# క్రైమ్ మిర్రర్®

THE

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
21-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 268

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## అందరికీ మత స్వేచ్ఛ

- విద్వేషపూరిత ప్రసంగాలపై త్వరలో అసెంబ్లీలో చట్టం
- క్రిస్మస్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- అన్ని మతాలకు సమానమైన హక్కు, అధికారం, స్వేచ్ఛ
- రాష్ట్రంలో ఇప్పటికే ఎవరి మతాన్ని వాళ్లు ఆచరించుకునే వాతావరణం
- మత ప్రాతిపదికన దాడులపై ఉక్కుపాదం
- మైనారిటీలకు అందించే సంక్షేమం దయ కాదు.. అది వారి హక్కు అని స్పష్టి కరణ

హైదరాబాద్: మతాలను కించపరిచే విధంగా ఎవరైనా మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుని శిక్షించడానికి వీలుగా త్వరలోనే శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన చట్టాన్ని తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇటీవల కర్ణాటక అసెంబ్లీలో ఇతర మతాలను తక్కువ చేసే విధంగా మాట్లాడితే శిక్షించే విధంగా చట్టాన్ని సవరించారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా బడ్జెట్ సమావేశాల్లో అలాంటి చట్టాన్ని తీసుకొస్తామని తెలిపారు.

2లో

## ఇక మహా ఉద్యమమే

- ఉపాధి హామీ పథకాన్ని బుల్డోజ్ చేశారు
- 11 ఏళ్లుగా ప్రజా వ్యతిరేక పాలనే
- మోదీ ప్రభుత్వంపై సోనియా ఆగ్రహం



2లో

## సీఎం కాలు ఒకటి కాంగ్రెస్‌లో.. మరొకటి బీజేపీలో ఉంది

- రేవంత్, రాహుల్ ఐరన్‌లెగ్‌లు
- దమ్ముంటే పార్టీమారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకెళ్లాలి
- మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్





## ఈ వయసులోనే జీవితానికి బాట

- చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృద్ధికి బాటలు వేస్తాయి సీఎం చంద్రబాబు
- అనకాపల్లిలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలుకు నిర్ణయం
- వ్యక్తిగత శుభ్రత, ఆత్మవిశ్వాసం పెంచడమే కార్యక్రమ లక్ష్యం
- పార్వతీపురం మన్యం కలెక్టర్ ఆలోచనను ప్రశంసించిన ముఖ్యమంత్రి
- త్వరలో 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటన

చిన్న చిన్న ఆలోచనలు ఒక్కోసారి అభివృద్ధికి, గొప్ప మార్పులకు బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొన్ని ఆలోచనలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తెస్తాయని, 'ముస్తాబు' అలాంటి కార్యక్రమమేనని తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం

మిగతా 2లో

## కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

- నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ
- ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం
- మిడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్

హైదరాబాద్,డిసెంబర్20(ఆర్ఎన్ఎ): తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు.

2లో



2లో

## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

- పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీదే విజయం
- బిహార్ ఫలితాలు బెంగాల్‌లోనూ పునరావృతం
- 'పరివర్తన్ సంకల్ప సభ'లో తేల్చిచెప్పిన ప్రధాని నరేంద్ర మోదీ
- డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపు




## ప్రభుత్వ ఉద్యోగాల్లో నైతికతకూ చోటివ్వాలి

- నేటి పాలనకు చదువుల ప్రతిభ ఒక్కటే చాలదు
- నైతిక నిర్ణయ శక్తి, భావోద్వేగ మేధస్సు, నాయకత్వం, టీమ్‌వర్క్ ఉండాలి
- అలాంటి వారే దేశ సేవలో ముందు వరుసలో నిలబడతారు
- పీఎస్సీల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

2లో

## పార్లమెంట్ ముట్టడికి యత్నం

- బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్తత
- హదీ అంత్యక్రియల తర్వాత పార్లమెంట్‌వైపు దూసుకొచ్చిన జనం
- లాఠీచార్జి చేసి చెదరగొట్టిన పోలీసులు
- హదీ జ్ఞాపకాలు సజీవం అంటూ నివాళులర్పించిన మహ్మద్ యూనస్

ఢాకా: 'ఇంక్విలాబ్ మంచ్'నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హదీ అంత్యక్రియలు పూర్తయిన తర్వాత వేలాది మంది జనం బంగ్లాదేశ్ పార్లమెంట్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. శనివారం పార్లమెంట్ వైపు ర్యాలీగా దూసుకొస్తున్న ప్రజలను పోలీసులు అడ్డుకున్నారు. లాఠీచార్జి చేసి వారిని చెదరగొట్టారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అతికష్టంమీద పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అంతకుముందు పార్లమెంట్ ప్రాంగణంలో హదీ మృతదేహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్,





## ఒక గొప్ప నాయకుడిని ఒక కులానికి పరిమితం చేస్తారా?

- గొప్ప నాయకులకు కులాలను ఆపాదించవద్దన్న పవన్ కల్యాణ్
- పొట్టి శ్రీరాములును ఒక కులానికి పరిమితం చేయడంపై ఆవేదన
- ఉభయగోదావరి జిల్లాల్లో అమరజీవి జలధార ప్రాజెక్టుకు శంకుస్థాపన
- రూ.3,050 కోట్ల వ్యయంతో సురక్షిత తాగునీటి పథకం
- బూర్గుల, పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకున్న ఉపముఖ్యమంత్రి

# ఒక గొప్ప నాయకుడిని ఒక కులానికి పరిమితం చేస్తారా?: పవన్ కల్యాణ్

మహనీయులకు, గొప్ప నాయకులకు కులాలను అంటగడితే మనం ఎప్పటికీ భారతీయులుగా ఎదగలేమని, కేవలం కులాల సమూహంగానే మిగిలిపోతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.3,050 కోట్ల వ్యయంతో చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అంబేద్కర్, గాంధీ, పొట్టి శ్రీరాములు వంటి వారు అందరి కోసం ఆలోచించిన గొప్పవారని, వారిని కులాలకు అతీతంగా చూడాలని సూచించారు. గతంలో తాను పొట్టి శ్రీరాములు జయంతి నాడు నివాళులు అర్పించేందుకు వెళ్తే, ఆయన విగ్రహం ఒక ఆర్యవైశ్య సత్రం వద్ద ఉందని చెప్పారని, ఆ రోజు తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని గుర్తుచేసుకున్నారు. తెలుగు ప్రజలందరి కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తిని ఒక కులానికి, నెల్లూరు జిల్లాకు పరిమితం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 5 జిల్లాల్లో 'అమరజీవి జలధార' వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు 'అమరజీవి' అని పేరు పెట్టడానికి బలమైన కారణం ఉందని వివరించారు. తెలుగువారంతా ఏకం కావాలని ముఖ్యమంత్రి పదవిని త్యాగం చేసిన బూర్గుల రామకృష్ణారావు, తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు తనకు ఎంతో ఇష్టమైన నాయకులని, వారి త్యాగాలను స్మరించుకుంటూనే ఈ పథకానికి ఆ పేరు పెట్టినట్లు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగాల్లో నైతికతకూ చోటివ్వాలి

హైదరాబాద్: ప్రభుత్వ పాలనను ముందుకు నడిపే అధికారులు, ఉద్యోగుల ఎంపిక ప్రక్రియలో నైతికతకూ ప్రాధాన్యం ఇవ్వాలని.. ఈ దిశగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కృషి చేయాలని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సూచించారు. నేటి పాలనకు కేవలం చదువుల ప్రతిభ ఒక్కటే చాలదన్నారు. నైతికంగా నిర్ణయం తీసుకునే శక్తి, భావోద్వేగ మేధస్సు, నాయకత్వ లక్షణాలు, టీమ్‌వర్క్ చేయించే సత్తా తప్పనిసరి అన్నారు. అలాంటి వారే దేశ సేవలో ముందు వరుసలోకి వస్తారని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ (పీఎస్‌సీ)ల రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వికసిత్ భారత్%-%2047 లక్ష్యాలను సాధించాలంటే పరిపాలన నాణ్యతతోపాటు పాలనను నడిపించే వ్యక్తుల నాణ్యత కూడా కీలకమన్నారు. దేశ పాలనా వ్యవస్థల నాణ్యత, సమగ్రత, సమర్థతను తీర్చిదిద్దడంలో పీఎస్‌సీల పాత్ర కీలకమని చెప్పారు. అర్హత, నిష్పక్షపాత ధోరణి, నైతికత కలిగిన అధికారులను ఎంపిక చేయాల్సిన బాధ్యత పీఎస్‌సీలపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వతంత్రత వల్లే పీఎస్‌సీలు ప్రతిభ, న్యాయం, పారదర్శకతలను కాపాడగలుగుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో పీఎస్‌సీలు నిష్పక్షపాత నియామకాల ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని.. పరిపాలనా స్థిరత్వాన్ని నిలబెట్టాయని ప్రశంసించారు. డిజిటల్ గవర్నెన్స్, మౌలికవసతుల అభివృద్ధి వంటి జాతీయ ప్రాధాన్యాల అమలు అధికారుల నాణ్యతపైనే ఆధారపడి ఉంటుందన్నారు. చిన్నపాటి అవకతవకలు కూడా సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తాయని, పరీక్షల్లో అక్రమాలను ఉపేక్షించొద్దని ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు. ఉన్నత ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో జ్ఞానాధారిత పరీక్షలతోపాటు ప్రవర్తన, నైతిక నైపుణ్యాల్ని అంచనా వేసే విధానాలను కూడా పీఎస్సీలు పరిశీలించాలని సూచించారు. వ్యక్తిత్వం, నైతిక ప్రవర్తనే దేశ నిర్మాణానికి, ప్రజా విశ్వాసానికి పునాది అని ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు.

## ఇక మహా ఉద్యమమే

న్యూఢిల్లీ: పేద కూలీల ప్రగతి కోసం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం బుల్డోజ్ చేసిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ మండిపడ్డారు. ఈ పథకాన్ని పక్కనపెట్టి కొత్తగా తీసుకొస్తున్న నల్ల చట్టంతో పేదలు ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తంచేశారు. చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం నిర్మిస్తామని తేల్చిచెప్పారు. ఈ మేరకు సోనియా గాంధీ శనివారం వీడియో సందేశం విడుదల చేశారు. ఉద్యమంలోకి అడుగుపెట్టాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని, గ్రామీణ పేదల ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలతో రైతులు, కూలీలు, భూమిలేని పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. దాదాపు 20 ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ చట్టం పార్లమెంట్‌లో ఏకాభిప్రాయంతో ఆమోదం పొందిన సందర్భాన్ని సోనియా గుర్తుచేశారు.

## కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు.

# పార్లమెంట్ ముట్టడికి యత్నం

(మొదటి పేజీ తరువాయి)జ

ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ, జమాత్ -ఇ-ఇస్లామీ, నేషనల్ సిటిజెన్ పార్టీ నేతలు, కార్యకర్తలు సహా వేలాది మంది జనం తరలివచ్చారు. 'ఢిల్లీ లేదా ఢాకా.. ఢాకా, ఢాకా', 'హదీ రక్తం వృథా కావడానికి వీల్లేదు'అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బంగ్లాదేశ్ ఉనికి ఉన్నంతవరకూ హదీ జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో ఉంటాయని మహ్మద్ యూ నస్ నివాళులర్పించారు. హదీ అంత్యక్రియల సందర్భంగా ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. హదీ మృతదేహాన్ని చూడడానికి సామాన్య ప్రజలకు అనుమతి ఇవ్వలేదు. దేశవ్యాప్తంగా శనివారం సంతాప దినంగా పాటించారు. ఈ నెల 12వ తేదీన ఎన్నికల ప్రచారం కోసం వెళ్తున్న హదీపై దుండగులు కాల్పులు జరిపారు. పరిస్థితి విషమించడంతో సింగపూర్ కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ఈ వార్త తెలిసిన వెంటనే బంగ్లాదేశ్‌లో జనం ఆందోళనకు దిగారు. గురువా రం రాత్రి పెద్ద ఎత్తున హింసాకాండ చోటుచేసుకుంది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై, పత్రికా కార్యాలయాలపై దాడులు జరిగాయి. అల్లరిమూక దాడిలో హిందూ కార్మికుడు దీపూచంద్ర దాస్ మృతిచెందాడు. శుక్రవారం కల్లా పరిస్థితి అదుపులోకి వచ్చింది. శనివారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని అధికారులు వెల్లడించారు. షరీఫ్ ఉస్మాన్ హదీ మృతదేహాన్ని పార్ల మెంట్ నుంచి ఢాకా యూనివర్సిటీ క్యాంపస్‌కు తరలించారు. క్యాంపస్ మసీదు సమీపంలో బంగ్లాదేశ్ జాతీయ కవి కాజీ నజ్రుల్ ఇస్లామ్ సమాధి పక్కనే ఖననం చేశారు. 1976లో నజ్రుల్ ఇస్లామ్‌ను ఇక్కడ సమాధి చేశారు. ఆయన తిరుగుబాటు కవిగానూ పేరుగాంచారు. హింస, విద్వేషాలకు వ్యతిరేకంగా ఉద్యమించారు. తన కవితలతో ప్రజలను చైతన్యవంతులను చేశారు. నజ్రుల్ ఇస్లామ్ కవితలను హదీ తన ప్రసంగాల్లో తరచుగా ప్రస్తావిస్తు ఉండేవారు. దదీపూచంద్ర హత్య కేసులో పది మంది అరెస్టు బంగ్లాదేశ్‌లో హదీ హత్య నేపథ్యంలో హిందూ కార్మికుడు దీపూచంద్ర దాస్(25)ను కొట్టి చంపిన కేసులో పది మంది నిందితులను పోలీసులు అరెస్టుచేశారు. గురువారం అల్లరి మూక దీపూచంద్రను దారుణంగా కొట్టి చంపి, దహనం చేసిన సంగతి తెలిసిందే.

# మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మమతా బెనర్జీ పార్టీ అవినీతి, బంధుప్రీతి కారణంగా రాష్ట్రం అధోగతి పాలైందని మండిపడ్డారు. ఇక్కడ మహా జంగిల్‌రాజ్ ప్రభుత్వం రాజ్యమేలుతోందని, అరాచక పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. గతంలో బిహార్‌లో ఆటవిక రాజ్యం ఉండేదని, సరిగ్గా అలాంటి పరిస్థితులే ఇప్పుడు బెంగాల్‌లో కనిపిస్తున్నాయని ఆరోపించారు. ఇటీవల బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించామని, అదే ఫలితం బెంగాల్‌లోనూ పునరావృతం కాబోతోందని తేల్చిచెప్పారు. బెంగాల్ రాష్ట్రం నాడియా జిల్లాలోని తాహెర్‌పూర్‌లో శనివారం నిర్వహించిన 'పరివర్తన్ సంకల్ప సభ'లో ప్రధాని మోదీ కోల్‌కతా నుంచి వర్చువల్‌గా ప్రసంగించారు. బెంగాల్ కోటపై జెండా ఎగురవేయబోతున్నామని స్పష్టంచేశారు. మహా జంగిల్‌రాజ్‌ను కచ్చితంగా అంతం చేస్తామని తేల్చిచెప్పారు. బిహార్ ఎన్నికల ఫలితాలతో బెంగాల్‌లో బీజేపీ విజయానికి ద్వారాలు తెరుచుకున్నాయని పేర్కొన్నారు. గంగా నది బిహార్ నుంచి బెంగాల్‌లోకి ప్రవహిస్తోందని వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని తీసుకురావాలన్నారు. "తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు నన్ను, బీజేపీని ఎంతగా వ్యతిరేకించినా మాకు అభ్యంతరం లేదు. కానీ, ప్రజలను ఎందుకు వేధిస్తున్నారో, రాష్ట్ర అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో సమాధానం చెప్పాలి. అవినీతి, బంధుపీత్రి, బుజ్జగింపు రాజకీయాల వల్ల ఇక్కడ ప్రగతి ఆగిపోయింది. ప్రజలు కష్టాలు పడుతున్నారు. కట్ మనీ, కమీషన్ల సంస్కృతికి చరమగీతం పాడాల్సిన సమయం వచ్చింది. బెంగాల్ నిజంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటే బీజేపీని గెలిపించాలి. మాకు ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తాం. తృణమూల్ కాంగ్రెస్ అకృత్యాల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. 'బతికి ఉండాలంటే బీజేపీ రావాలి' అనే నినాదం రాష్ట్రంలో మార్మోగిపోతోంది. చొరబాటుదారులకు తృణమూల్ కాంగ్రెస్ అండగా నిలుస్తుండడం సిగ్గుచేటు. వారిని కాపాడేందుకే ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను ఆ పార్టీ వ్యతిరేకిస్తోంది. మనదేశంలోకి అక్రమంగా ప్రవేశించినవారిని గుర్తిస్తే వచ్చే నష్టమేంటో చెప్పాలి. బంగ్లాదేశ్‌లో మతపరంగా వేధింపులకు గురై మన దేశంలోకి వచ్చినవారికి సీఏఏ ద్వారా పౌరసత్వం ఇవ్వాలని సంకల్పించాం. దానిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది. బాధితులను బెదిరించాలని చూస్తోంది" అని మోదీ విమర్శించారు. తాహెర్‌పూర్‌లో ప్రధాని మోదీకి బదులుగా బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనంద బోసు రూ.3,200 కోట్ల విలువైన రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించారు. భారీ పొగమంచు కారణంగా ప్రధాని మోదీ హెలికాప్టర్ వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. మోదీ హెలికాప్టర్‌లో కోల్‌కతా నుంచి తాహెర్‌పూర్ చేరుకు న్నారు. తాత్కాలికంగా ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌పై దిగాల్సి ఉండగా, పొగమంచు వల్ల అది సాధ్యం కాలేదు. దాంతో చేసేది లేక హెలికాప్టర్‌ను మళ్లీ కోల్‌కతా ఎయిర్‌పోర్టుకు మళ్లించారు. మోదీ కోల్‌కతా నుంచే వర్చువల్‌గా ప్రసంగించారు. మోదీ సభకు వెళ్తుండగా ప్రమాదం.. ముగ్గురి మృతి తాహెర్‌పూర్‌లో సభ సందర్భంగా విషాదం చోటుచేసుకుంది. మోదీ ప్రసంగించే సభకు వెళ్తుండగా రైలు ఢీకొట్టడంతో ముగ్గురు బీజేపీ కార్యకర్తలు మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. సీల్దా%-%కృష్ణానగర్ సెక్షన్‌లోని తాహెర్‌పూర్, బద్కుల్లా రైల్వేస్టేషన్ల మధ్య పొగమంచు వల్ల ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపా రు. కార్యకర్తల మృతిపట్ల ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

# అందరికీ మత స్వేచ్ఛ

(మొదటి పేజీ తరువాయి)

అన్ని మతాలకు సమానమైన హక్కు, అధికారం, స్వేచ్ఛను అందిస్తామని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్‌ను పురస్కరించుకుని క్రైస్తవులకు ఇచ్చిన విందు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 'రాష్ట్రంలో ఇప్పటికే ఎవరి మతాన్ని వాళ్లు ఆచరించుకుంటూ ఇతర మతాలను గౌరవించే వాతావరణాన్ని తీసుకొచ్చాం. మత ప్రాతిపదికన దాడులు చేయాలన్న ఆలోచన చేసినా, ఘటనలకు పాల్పడినా కఠినంగా అణచివేస్తూ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాం. క్రిస్టియన్, ముస్లిం మైనారిటీలకు అందించే సంక్షేమం, అభివృద్ధి ఎవరి దయ కాదు.. వాళ్ళ హక్కు. మైనారిటీల హక్కులను కాపాడటంతో పాటు భంగం వాటిల్లినా సరిదిద్దడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మైనారిటీలకు శ్మశానవాటికల సమస్య ఉంది. స్థల సమస్య కారణంగా ఊరికి కొంచెం దూరమైనా ప్రభుత్వ భూమిా కేటాయిస్తాం. స్థానికంగా అంబులెన్సులను ఏర్పాటు చేసుకుని అక్కడికి తీసుకెళ్ళాలి. బతకడానికి ఇల్లు ఇచ్చినప్పుడు, మరణించినప్పుడు వాళ్ళను ఎక్కడికి తీసుకువెళ్ళాలనేది కూడా ప్రభుత్వ బాధ్యతే..' అని ముఖ్యమంత్రి చెప్పారు. 'డిసెంబర్ క్రీస్తు ఆరాధకులకు మాత్రమే కాదు..యావత్ తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి కూడా ఒక మిరాకిల్ మంత్ (అద్భుతమైన నెల). ఈ మాసంలో యేసు ప్రభువు జన్మించి ప్రపంచానికి శాంతి సందేశం అందించి అందరినీ సన్మార్గంలో నడిపించారు. ఈ నెలలోనే సోనియాగాంధీ తన జన్మదిన కానుకగా 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల 60 ఏళ్ల బలమైన ఆకాంక్షను సాకారం చేశారు. అలాగే ఇదే మాసంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కావడం అనేది తెలంగాణ సమాజానికి ఒక మిరాకిల్. ఈ రెండేళ్లలో ఎంతమంది ఎన్ని రకాలుగా తిట్టినా, ఆరోపణలు చేసినా, ప్రజల మధ్యలో విద్వేషాలను రెచ్చగొట్టాలని ప్రయత్నం చేసినా, శాంతిని కాపాడుతూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాం. రాష్ట్రంలో ఈ రెండేళ్లలో ఆడబిడ్డల ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం దాదాపుగా రూ.8,500 కోట్లు ఖర్చు పెట్టింది. 65 లక్షల స్వయం సహాయక సంఘాల్లో ఉన్న ఆడబిడ్డలకు రూ.27 వేల కోట్ల రుణాలు సున్నా వడ్డీతో అందించి ఆర్థికంగా ఆదుకుంది. రేషన్‌కార్డు కలిగిన ప్రతి పేదవాడికి ప్రతి నెలా ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తున్నాం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరనే కాకుండా రూ.500 బోనస్ ఇస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తుతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందించడం ద్వారా ప్రతి పేదవాడి ఇంటిలో వెలుగులు నింపే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం..' అని సీఎం వివరించారు. 'క్రిస్టియన్ మిషనరీస్ ఒక యుద్ధం మాదిరిగా విద్య, వైద్య రంగాల్లో సేవలు అందించడం ప్రశంసనీయం. ప్రభుత్వాలతో సమానంగా పేదలకు సేవలు అందించడం వల్లే నిరక్షరాస్యతను నిర్మూలించి ప్రపంచానికే మేధస్సును అందించే సైంటిస్టులను, ఇంజనీర్లను ఉత్పత్తి చేయగలుగుతున్నాం. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విద్య, సాగునీటి రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు.



## ఈ వయసులోనే జీవితానికి బాట

తాళ్లపాలెంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ముస్తాబు కార్నర్'ను సీఎం పరిశీలించి, విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమం నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు కానుందని చంద్రబాబు ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఒక అధికారి చొరవతో మొదలైన మంచి పనిని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా రావాలి. చక్కగా తల దువ్వుకోవడం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి మంచి అలవాట్ల వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఈ ముస్తాబు కార్యక్రమానికి అదనంగా డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. దీనివల్ల విద్యార్థుల్లో చదువుపై శ్రద్ధ పెరగడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా అలవడతాయి" అని వివరించారు. రాష్ట్రంలోని 75 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. "మీరంతా రాష్ట్రానికి గొప్ప ఆస్తి. అందుకే అమ్మకు వందనం ద్వారా ఆర్థిక సాయం, నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తున్నాం. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చిన్నతనం నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా నాలెడ్జ్ ఎకానమీలో భాగం కావాలి" అని ఆకాంక్షించారు.

## సీఎం కాలు ఒకటి కాంగ్రెస్‌లో.. మరొకటి బీజేపీలో ఉంది

హైదరాబాద్, సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "రేవంత్‌రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటారో నాకు తెలియదు. కానీ, నేను మాత్రం ఆయనను ఫుట్‌బాల్ ఆడుకుంటాను" అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. రేవంత్‌లా కుటుంబ సభ్యుల విషయంలో తాను చిల్లర రాజకీయాలు చేయనని అన్నారు. కాంగ్రెస్ సర్కారుకు హనీమూన్ పీరియడ్ ముగిసిందన్నారు. కేసీఆర్ త్వరలోనే ప్రజల్లోకి వస్తారని, తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగే కీలక సమావేశంలో బీఆర్ఎస్ శ్రేణులకు భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో కేటీఆర్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఢిల్లీలో రేవంత్‌రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్లల్లో జరుగుతున్నాయో తమకు తెలుసునన్నారు. బీజేపీ ఎంపీ దూబే గృహప్రవేశానికి సీఎం ఎందుకు వెళ్లారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రేవంత్ ఇంటిని రీమోడల్ చేయించింది బీజేపీ ఎంపీయేనని, సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇస్తుందే ముఖ్యమంత్రి అని ఆరోపించారు. అఖిలేశ్‌యాదవ్ తమ పాత మిత్రుడని, ఆయన ఫ్రెండ్లీగా ఉంటే బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావుకు బాధ ఎందుకని ప్రశ్నించారు. తాను ఐరన్ లెగ్ కాదని, రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీలే రాష్ట్రానికి ఐరన్‌లెగ్‌లు అని, వారి వల్ల పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని ఆరోపించారు. విరూపాక్ష వంటి కంపెనీలు కర్నూలుకు వెళ్లడం రేవంత్ ప్రభుత్వ చేతగానితనమేనన్నారు. కాగా, వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులతో కేటీఆర్ శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలను ఎవరూ హరించలేరన్నారు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల ఎన్నికలను ఇప్పుడు నిర్వహించలేరని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తాము అభివృద్ధి కోసం మారామంటూ మైక్‌లో స్పష్టంగా చెప్పారని కేటీఆర్ అన్నారు.

# కేంద్రం జి రామ్ జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన జి రామ్ జి ఉపాధి బిల్లు వ్యవసాయ కార్మికులకు,పేదలకు తీవ్రంగా నష్టం చేసేదని ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహం వద్ద బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు,పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. పాత బిల్లుకు సంబంధించి మహాత్మా గాంధీ పేరు మాత్రమే మారుస్తున్నామని ఇది మెరుగైనటువంటి బిల్లు అని 100 రోజుల పని 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు ద్వారా ఈరోజు ఇచ్చిందని అన్నారు.జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని వారు విమర్శించారు.రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశంఉండదన్నారు.జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులుకేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్నినీరుగార్చటమే అన్నారు.దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు.పని ప్రదేశాలలో యంత్రాల వినియోగంపై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయమన్నారు. 2004 లో సిపిఎం వామపక్ష పార్టీల సపోర్టుతో ఏర్పడిన యూపీఏ-1ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం వామపక్ష పార్టీలుతీసుకువచ్చాయని గుర్తు చేశారు.గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని వారు అన్నారు. తక్షణమే జీ రామ్ జీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు పార్టీ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు,పట్టణ కమిటీ సభ్యులు వేముల లక్ష్మయ్య శీలం ఇందిర, నాయకులు మారబోయిన ముత్యాలు,కూచిమల్ల కిష్టయ్య,ఎడవెల్లి రాములు,వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు





- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ
- ప్రభుత్వ పాఠశాలలో అపార అనుభవమున్న ఉపాధ్యాయులున్నారు
- డీఈఓ కే సత్యనారాయణ

**చౌటుప్పల్.డిసెంబర్ 20. క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. జయశ్రీ తెలిపారు. క్రమశిక్షణ సమయస్ఫూర్తితో మెలిగి ఏకాగ్రతతో విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు ఆమె ఉద్బోధించారు. శనివారం మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి,యాదాద్రి జిల్లా డీఈవో సత్యనారాయణలతో కలిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ 9 జెడ్పి పాఠశాలలకు చెందిన 321 మంది పదో తరగతి విద్యార్థులకు రూ.1.80 లక్షల విలువైన స్నాక్స్, నీళ్ల సీసాలు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు ఆమె చేతుల మీదుగా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న 10వ తరగతి విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు రిలయబుల్ ట్రస్ట్ ముందుకొచ్చినందుకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు పోషకాహారంతోనే ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. అనంతరం డి. ఈ.ఓ సత్యనారాయణ మాట్లాడుతూ.. చదువు సంస్కారం నేర్పుతోందని తెలిపారు. పన్నెండేళ్ల కాలం లక్ష్యసాధన కోసం పట్టుదలతో విద్యాభ్యాసం చేస్తే జీవితమంతా సంతోషంగా ఉండవచ్చునని తెలిపారు. ఈ దశలో విద్యార్థులు ఇప్పుడు చదువును నిర్లక్ష్యం చేస్తే జీవితమంతా కష్టపడాల్సి వస్తుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, వారి విజ్ఞానాన్ని వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఉద్బోధించారు.అలాగే ఎంపీడీవో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ... గ్రామీణ విద్యార్థుల సమస్యలను తాను ప్రత్యక్షంగా చూస్తున్నానని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి మాట్లాడుతూ తాను ప్రభుత్వ నవోదయ విద్యా లయంలో చదువుకున్నానని తెలిపారు. తల్లిదండ్రులు గర్వించే స్థాయికి పిల్లలు ఎదగాలని సూచించారు. "నీలాగా నీ పొరుగు వాడిని ప్రేమించు నీకున్న దాంట్లో పదిమందికి సహాయపడు" అని చర్చి ఫాదర్ చెప్పిన బోధనను నా గుండెలో పదిలపరుచుకుని, నా మిత్రులతో కలిసి రిలయబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు, వృద్ధులకు, అనాథలకు, నిర్భాగ్యులకు సహకారం అందిస్తున్నామ ని తెలిపారు. పాఠశాలలో నూరు శాతం హాజరు ఉన్న విద్యార్థులకు డీఈఓ కే సత్యనారాయణ తన చేతుల మీదుగా బహుమతులను అందజేసి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, దీపా జోషి, హనుమంతు, ఉదయ, అశోక్, రఘుమారెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంత్ గాడ్గే బాబాకు నివాళులర్పించిన ప్రజాసంఘాల నాయకులు

- పార్లమెంటుకు సంత్ గాడ్గేబాబా పేరు పెట్టాలి -ముత్యాల నర్సింగరావు భారత రత్న ప్రకటించాలి - డాక్టర్ రాజా సర్
- సంత్ గాడ్గేబాబా జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా చేయాలి - రాజ్ కుమారి అల్వాల్



**నల్లకుంట,డిసెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** సంత్ గాడ్గే బాబా 69వ వర్ధంతి వేడుకలను హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో శనివారం గాడ్గే బాబా దళిత్ సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ స్వామి అల్వాల్ అపరజిత్ కూతురు రాజ్ కమారి అల్లుడు సెబాస్టియన్ అధ్వర్యంలో డాక్టర్ రాజా సర్ ముఖ్యఅతిథిగా హాజరై సంత్ గాడ్గే బాబా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు మాట్లాడుతూ గాడ్గే బాబా సాధువు, సంఘ సంస్కర్త, గ్రామాల్లో శుభ్రత, తోటి వారికి సాయపడే లక్షణం, కుల నిర్మూలన, అంటరానితనం నిర్మూలన,ఆధ్యాత్మిక చైతన్యం, సేవా వంటి వాటిని ప్రచారం చేస్తూ 143 పాఠశాలలు, మహారాష్ట్ర యూనివర్సిటీ కూడా స్థాపించడం జరిగింది.గాంధీజీ కంటే 15 సంవత్సరాల ముందే "స్వచ్ఛభారత్"ను కనిపెట్టి ఆచరించిన మహనీయుడు. డాక్టర్ రాజా సర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన "గురువు"గా బాబా ని ప్రకటించుకోవడం జరిగింది. అలాంటి గొప్ప వ్యక్తిత్వం కలిగిన సంత్ గాడ్గే బాబా సేవలను ప్రభుత్వం గుర్తించి జయంతిని అధికారికంగా నిర్వహించాలని వారన్నారు రాజ్ కుమారి అల్వాల్ మాట్లాడుతూ సంత్ గాడ్గేబాబాకు భారత రత్న ఇవ్వాలి , పార్లమెంటుకు ఆయన పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నేటి తరానికి వారెంతో ఆదర్శమూర్తి అని కొనియాడారు. వారు చేసిన సేవలను ముందు తరాలకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్రపు సుదర్శన్,ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బర్లపాటి జయరాం, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సిములు యం,నర్సింగ్ రావు ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బడుగుల బాలకృష్ణ, సీనియర్ నాయకులు రంగుల వేణు, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలాస సాయి కుమార్,జిల్లా నాయకులు కొట్ర సంపత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ మ్యూజికల్ ర్యాలీ కరపత్రం ఆవిష్కరణ

**కోదాడ డిసెంబర్ 20 క్రైమ్ మిర్రర్ :** కోదాడ వండర్ఫుల్ ఫాస్టర్స్ కోదాడ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 21వ తారీఖున క్రిస్మస్ మ్యూజికల్ ర్యాలీ కి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా పాస్టర్స్ మాట్లాడుతూ డిసెంబర్ 21వ తారీకు సాయంత్రం నాలుగు గంటలకు సిసి రెడ్డి కాన్వెంట్ నుంచి ప్రారంభమై పెద్ద ఎత్తున మ్యూజిక్ ర్యాలీ పట్టణములు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ శాసన సభ్యురాలు నలమాజ పద్మావతి రెడ్డి ,పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ ప్రజా నాయకులు గడ్డం వెంకట సూర్య రెడ్డి తదితరులు పాల్గొంటారని ఈ ర్యాలీలో కోదాడ ప్రాంత క్రైస్తవులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డా జె సుదర్శనం, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ డా కె జోసెఫ్, క్రైస్తవ జాతీయ నాయకులు బిషప్ సామ్యూల్, జిల్లా మీడియా కన్వీనర్ జె జె సామ్యూల్ సన్, పాస్టర్లు కె. శ్యామ్ సుందర్, పి. సైమన్, కొర్నెలి, దానియేలు, రాము జేకర్యా, సురేష్, జాబెజ్, హానోక్ పీటర్, జాషువా, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.





## నూతన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని సన్మానించిన మాజీ సర్పంచులు దేశిడి ప్రభావతి నరేందర్ రెడ్డి


**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం, రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ ఒకటిగా నిలిచి 3,029, బంపర్ మెజార్టీతో గెలిచిన సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామినీ సన్మానించిన మాజీ సర్పంచులు దేశిడి ప్రభావతి నరేందర్ రెడ్డి అనంతరం నూతనంగా ఉప సర్పంచ్ గా పల్లె మల్లారెడ్డి ని ఎన్నికైన వారిని మాజీ సర్పంచులు దేశిడి ప్రభావతి నరేందర్ రెడ్డి సన్మానించారు. అనంతరం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ మీ ఆశీస్సులతో మీ ఆలోచనలతో ముందుకు సాగుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోన్రెడ్డి నరసింహ, మాజీ ఎంపిటిసి రుద్ర రాములు, మురారి శెట్టి వెంకటేష్, పందుల వెంకటేష్, గడ్డం యాదగిరి, రాపర్తి శేఖర్, బాలగోని యాదయ్య, గురుగంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.



## టీ ఎస్ యు టి ఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశంవిజయవంతం చేయాలి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఈనెల 21 న సాయి గణేశా ఫంక్షన్ హాల్ భువనగిరి రోడ్ వలిగొండ లో అమరజీవి నల్లబెల్లి బలరాం ప్రాంగణం వలిగొండ లో జరుగుతాయని,సమావేశాలనుఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య తెలిపారు.ఈ సందర్భంగా ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ఈ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలకు భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయ పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి ప్రధాన కార్యదర్శి ఆదిమూల వెంకట్,జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ,రాష్ట్ర కార్యదర్శిలు సిహెచ్ రాములు ఎం రాజశేఖర్ రెడ్డి,జి నాగమణులు ఈ సమావేశంలో పాల్గొంటారని,ఈ జిల్లా కమిటీ విస్తృత సమావేశంలో ప్రభుత్వ విద్యా రంగం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను ఈ సమావేశాల్లో తీసుకుంటామని తెలిపారు.ఇంత ప్రాముఖ్యత కలిగిన జిల్లా కమిటీ విస్తృత సమావేశాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు,ఆహ్వాన సంఘం చైర్మన్ ఈదుల శ్రీనివాసరెడ్డి,నాగెల్లి వెంకటేశ్వర్లు,కె సైదారెడ్డి,టి భిక్షపతి, ఈ రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ రూరల్ సిఐ సస్పెండ్



**కోదాడ డిసెంబర్ 20 క్రైమ్ మిర్రర్ :** కోదాడకు చెందిన కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటన నేపథ్యంలో పోలీసు శాఖలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం ని సస్పెండ్ చేస్తూ, చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం రాత్రి మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.లాకప్‌లో రాజేష్ మృతి చెందిన ఘటనపై ఇప్పటికే ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఈ ఘటన రీత్యా అప్పటి కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డిని ఇటీవల బదిలీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా రూరల్ సీఐపై కూడా చర్యలు తీసుకోవడం గమనార్హం.

## త్రిబుల్ ఐటీ లో సీటు పొందిన బీసీ గురుకుల విద్యార్థి

**-విద్యార్థిని అభినందించిన ఎంజేపీటీ బాలుర ప్రిన్సిపల్ శిరీష**

**చౌటుప్పల్. డిసెంబర్ 20. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో 2023 -25 విద్యా సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో 963 మార్కులతో విద్యను పూర్తి చేసుకొని త్రిబుల్ ఐటీ లో సీటు పొందిన విద్యార్థి ఆంగోతు సునీల్ కుమార్ నాయక్ ను ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శిరీష శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు. యాదాద్రి జిల్లా, నారాయణపురం మండలం,పోర్లగడ్డ తాండ గ్రామానికి చెందిన అంగోతు సునీల్ కుమార్ నాయక్ ఎంపీసీ గ్రూపులో 963 మార్కులతో ఉత్తీర్ణత సాధించి గత సంవత్సరం జరిగిన త్రిబుల్ ఐటీప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి కేరళ కొట్టాయంలో త్రిబుల్ ఐటీ కళాశాలలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శిరీష మాట్లాడుతూ... విద్యార్థులు భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తద్వారా కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, ఎంజేపీటీ సొసైటీ కి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బీసీ గురుకులంలో చదివిన విద్యార్థి సునీల్ కుమార్ నాయక్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని చదవాలని సూచించారు. బీసీ గురుకులాల్లో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. అనంతరం తెలుగు లెక్చరర్ రవికుమార్ మాట్లాడుతూ... విద్యార్థి సునీల్ కుమార్ నాయక్ మన కళాశాలలో ఇంటర్ విద్యను మంచి మార్కులతో పూర్తి చేసుకొని త్రిబుల్ ఐటీలో సీటు సాధించి రావడం గర్వకారణం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ షబానా బేగం,లెక్చరర్స్ అన్వర్ ఉన్నిసా,లీల, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్

ఎడిటోరియల్

4

ఆదివారం

21-12-2025

## ఎడిటోరియల్

# హైదరాబాద్ ప్రైవేట్ రాకెట్ ప్రత్యేకతలేంటి?

'ఓపెనింగ్ స్పేస్ ఫర్ ఆల్ (అంతరిక్షంలో అందరికీ అవకాశం)"ఈ నినాదంతో స్థాపించిన హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ రాకెట్‌ను తయారు చేసింది. ఇది భారతదేశపు తొలి వాణిజ్య ఆర్బిటాల్(భూకక్ష్య ) రాకెట్‌గా ప్రకటించింది. ఈ రాకెట్‌కు భారత అంతరిక్ష పితామహుడిగా పేరొందిన విక్రమ్ సారాభాయ్ పేరుతో విక్రమ్-1గా నామకరణం చేసింది. ఇప్పటివరకు రాకెట్లు అంటే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఆధ్వర్యంలోనే తయారయ్యేవి. అయితే, కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష సాంకేతికతలో ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించడంతో విక్రమ్-1 రాకెట్‌ను తయారు చేసి ప్రయోగానికి సిద్ధమవుతోంది స్కైరూట్ ఏరో స్పేస్ కంపెనీ. ఉపగ్రహాల(శాటిలైట్స్)ను అంతరిక్షంలోకి తీసుకెళ్లడంలో లాంచ్ వెహికల్స్‌దే కీలకపాత్ర. ఉపగ్రహాల బరువును బట్టి లాంచ్ వెహికల్‌ను ప్రయోగిస్తుంటారు. ఇస్రో తరఫున పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్(పీఎస్ఎల్వీ), జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్(జీఎస్ఎల్వీ) వంటి వాటిని ఉపయోగిస్తున్నారు. వీటిల్లో పీఎస్ఎల్వీకి సుమారు 1400 కిలోల బరువు వరకు మోసుకెళ్లే సామర్థ్యం ఉంది.

జీఎస్ఎల్వీకి సుమారు 4 వేల నుంచి 6 వేల కిలోల పేలోడ్ సామర్థ్యం ఉంది. స్పేస్ టెక్నాలజీలో ప్రైవేటు పెట్టుబడులు లేదా కంపెనీలకు అవకాశం కల్పించాలని జూన్ 2020లో కేంద్ర కేబినెట్ నిర్ణయించడంతో ఈ రంగంలో పెద్దసంఖ్యలో కంపెనీలు ఏర్పాటయ్యాయి. అప్పటికి రెండేళ్ల కిందటే 2018లో స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ ప్రారంభించారు ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు పవన్ కుమార్ చందన, భరత్ కుమార్ డాకా."ఆ సమయంలో పెద్దగా ఫండింగ్ లేదు. స్పేస్ టెక్నాలజీలో అంత ప్రతిభ లేదు. భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో లబ్ధి పొందాం" చెప్పారు పవన్ కుమార్. పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీతో పోల్చితే స్కైరూట్ అభివృద్ధి చేసిన విక్రమ్ -1 లాంచ్ వెహికల్ పే లోడ్ సామర్థ్యం చాలా తక్కువే. దీని పే లోడ్ సామర్థ్యం 500 కిలోలుగా ఉందని, ప్రాథమికంగా 350 కిలోల పే లోడ్ సామర్థ్యంతో ప్రయోగాలు చేపడతామని పవన్ కుమార్ చెప్పారు ."40 టన్నుల బరువు, 20 మీటర్ల ఎత్తుతో లాంచ్ వెహికల్ ఉంటుంది" అని చెప్పారు. భూ ఉపరితలం నుంచి 500 కిలోమీటర్ల వరకు అంతరిక్షంలోకి వెళ్లగలదని స్కైరూట్ కంపెనీ చెబుతోంది. సెకనుకు 8 కిలోమీటర్ల వెలాసిటీతో శాటిలైట్‌ను ప్రవేశపెట్టే సామర్థ్యం కలిగివుంది. 1.7 మీటర్ల వ్యాసంతో 1200 కేఎన్ థ్రస్ట్ సామర్థ్యంతో లాంచ్ వెహికల్ తయారైంది. త్రీడీ ప్రింటెడ్ లిక్విడ్ ఇంజిన్ కారణంగా సాధారణ ఇంజిన్‌తో పోలిస్తే 50 శాతం తక్కువ బరువుంటుంది. సాలిడ్ ఫ్యూయెల్ బూస్టర్స్, కార్బన్ కంపోజిట్ స్ట్రక్చర్ (కార్బన్ ఫైబర్‌తో తయారైనవి) కలిగివుంది. ఏరోస్పేస్ కంపెనీ 2022 నవంబర్ 18న సబ్ ఆర్బిటాల్(భూ ఉప క్షక్ష్య) లాంచ్ వెహికల్‌ను ప్రయోగించింది. దీనికి అప్పట్లో విక్రమ్-ఎస్‌గా నామకరణం చేశారు. ఇది భూమి ఉపరితలం నుంచి 80 కిలోమీటర్ల వరకు వెళ్లి భూ ఉపకక్ష్యను తాకింది. కానీ, దీనికి శాటిలైట్‌ను ప్రవేశపెట్టే సామర్థ్యం లేదు. "విక్రమ్- ఎస్ అనేది టెస్ట్ రాకెట్ మాత్రమే" అని పవన్ చెప్పారు. ఆ ప్రయోగం విజయవంతం కావడంతో విక్రమ్-1 లాంచ్ వెహికల్ చేపట్టి మూడేళ్లలోనే పూర్తి చేసినట్లుగా పవన్ కుమార్ చందన చెప్పారు ."భవిష్యత్తులో ప్రతి నెలా ఒక లాంచ్ వెహికల్ తయారు చేసి అందుబాటులోకి తీసుకురావాలనేది మా లక్ష్యంగా పెట్టుకున్నాం" అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2023లో ఇండియన్ స్పేస్ పాలసీ తీసుకొచ్చింది. ప్రభుత్వేతర సంస్థలు కూడా అంతరిక్ష సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ఈ పాలసీ ఎంతో కీలకంగా మారిందని ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ చెప్పారు."స్పేస్ పాలసీ స్కైరూట్ వంటి ఎన్నో సంస్థలకు మరింత చేయూతనిచ్చింది" అని ఆయన అన్నారు. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్(ఇన్ స్పేస్) నిబంధనలకు లోబడి ప్రైవేటు సంస్థలు పనిచేయాల్సి ఉంటుంది. మూడేళ్ల కిందట ఇన్ స్పేస్ ప్రారంభించడం వెనుక ఉద్దేశం.. ప్రైవేట్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవకాశం కల్పించాలన్నదే అని ఇన్ స్పేస్ చైర్మన్ పవన్ గోయెంకా చెప్పారు. విక్రమ్ -2 లాంచ్ వెహికల్‌ను 2026లో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా భరత్ కుమార్ డాకా చెప్పారు. కంపెనీ చెబుతున్న వివరాల ప్రకారం, విక్రమ్-2 లాంచ్ వెహికల్ 900 కిలోల పేలోడ్ సామర్థ్యంతో తయారు చేస్తున్నట్లుగా ఉంది. ఇందుకు అడ్వాన్స్‌డ్ క్రయోజెనిక్ ఇంజిన్ తయారు చేస్తున్నట్లుగా చెబుతోంది. భవిష్యత్తులో రీ యూజబుల్ లాంచ్ వెహికల్స్(రాకెట్స్) తయారు చేయాలనే ఆలోచన ఉన్నట్లుగా పవన్ చెప్పారు. ప్రపంచ దేశాలకు శాటిలైట్స్ లాంచ్ చేయడానికి రాకెట్ల అవసరం చాలా ఉందని, ఆ ఆలోచనతోనే లాంచ్ వెహికల్స్ తయారీకి స్కైరూట్ నిర్ణయించిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ప్రైవేటు రాకెట్ తయారీ కంపెనీలు పెద్దయెత్తున వస్తున్నాయి. అమెరికాలో స్పేస్-ఎక్స్ సహా వివిధ సంస్థలున్నాయి. రాకెట్స్ తయారు చేస్తున్నాయి. భారత్‌లో లాంచ్ వెహికల్స్‌ను ప్రైవేటు కంపెనీలు తీసుకురావడం కీలక మలుపుకానుంది. 2015 నుంచి 2024 మధ్య 393 విదేశీ, మూడు స్వదేశీ కమర్షియల్ శాటిలైట్స్‌ను ఇస్రో ప్రయోగించింది. దీని ద్వారా 439 మిలియన్ యూఎస్ డాలర్ల ఆదాయం సమకూరింది. భారత స్పేస్ రంగంలో 2024లో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్డీఐ) అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దేశీయంగా ఇప్పటికే స్పేస్ టెక్నాలజీలో 300కుపైగా స్టారప్‌లు పనిచేస్తున్నాయని పవన్ గోయెంకా చెప్పారు. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ డేటా ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 నాటికి 376 స్టార్టప్‌లు కేంద్రానికి దరఖాస్తు చేసుకున్నాయి. ఒకే ఒక్క స్టార్టప్ ఉండగా , 2024 నాటికి 200 కంపెనీలు వచ్చాయని నిరుడు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రకటించింది. గ్లోబల్ స్పేస్ ఇండస్ట్రీలో భారత్ వాటా 2021లో రెండు శాతం (8.4 యూఎస్ బిలియన్ డాలర్లు)గా ఉంది. 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, ఎగుమతులు 11 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని భారత ప్రభుత్వం అంచనా వేస్తోంది. జ

# సవాల్ విసురుతున్న గంజాయి మాఫియా !



గంజాయి మాఫియా విజృంభిస్తోంది. తాజాగా నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా గ్యాంగ్ ఘాతుకానికి కొట్టాచిట్టం పెంచలయ్య బలయ్యారు. ఇది ఆరంభం మాత్రమే. ఎందుకంటే ఇప్పటి వరకు గంజాయి మాఫియా పట్టుబడడం లేదా తప్పించుకోవడం మాత్రమే చూశాం. ఇక హత్యలకు సంకేతం అన్నట్లుగా పెంచలయ్య మర్డర్‌ను భావించాలి. పెంచలయ్యను చంపిన దుర్మార్గులను వారి వెనుకనున్న డాన్‌లపైన దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ విషయంలో ఎపి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గంజాయి చాపకింద నీరులా ప్రవహిస్తోంది. కాసులు కురిపించడంతో పలువురు దీనికి ఆకర్శితులై కుటీరపరిశ్రమగా వాడుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇది బాగా విస్తరించింది. అన్ని ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయిని సరఫరా చేస్తున్నారు. దీనితో విద్యార్థులు యువత చెడుదారి పడుతున్నారు. డ్రగ్స్ మాఫియాల వెనక రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వారిపై ఉక్కుపాదం మోపి, తక్షణం డ్రగ్స్, గంజాయి తదిర మాఫియాలను నిర్మూలించాల్సి ఉంది. ఎందుకంటే మద్యం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలను అరికట్టకపోతే సమాజం దారి తప్పుతుంది. పాలకులు ఎంతసేపు పెన్షన్ల పంపిణీ, బియ్యం పంపిణీలపై దృష్టి పెట్టడం మానాలి. హెలికాప్టర్లు వేసుకుని ఊరేగడం మానాలి. హెలికాప్టర్, విమానాల్లో తిరగడానికి వందల కోట్లు తగలేస్తున్నారు. ఆ డబ్బులను మాఫియాలను అరికట్టేందుకు వినియోగించాలి. ప్రజా చైతన్య కార్యక్రమాలను చేపట్టాలి. విశాఖ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి విచ్చలవిడిగా సాగవుతోంది. అక్కడ నుంచి జిల్లాలోకి అక్రమంగా గంజాయి రవాణా అవుతోంది. ముఖ్యంగా ఒడిశా, అల్లూరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి ఎక్కువగా వస్తోంది. మారేడుమిల్లి, రంపచోడవరం మీదుగా జగ్గంపేటకు గంజాయి రావాణా సాగుతోంది. అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా ఎగుమతి అవుతోంది. ఇటీవల తెలంగాణలో కూడా విచ్చల విడిగా గంజాయి ప ట్టుబడుతోంది. అయితే పట్టుబడుతున్న గంజాయి లేదా డ్రగ్స్ కొంత మాత్రమే. ఇప్పటికే అది గుట్టుచప్పుడు కాకుండా రవాణా అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు తలచుకుని గట్టిగా చర్యలు తీసుకుంటే దీనిని అరికట్టవచ్చు. మొగ్గలోనే దీనిని తుంచివేయాలి. ఈగిల్ టీమ్‌లకు మరింత బలగాలను ఇచ్చి అదేపిగా తనిఖీలు చేపట్టాలి. ఎక్కడెక్కడ పండిస్తున్నారో గుర్తించి ధ్వంసం చేయాలి. అయితే పోలీసులు నిఘా పెట్టి అరెస్టులు చేస్తున్నా గంజాయి రవాణా మాత్రం ఆగట్లేదన్న ఆరోపణలే ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా నగరాల్లో విద్యార్థులు, యువతను టార్గెట్ చేస్తున్నారు. అందుకే పట్టణ ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. యువత, విద్యార్థులనే గంజాయి మాఫియా టార్గెట్ చేసుకుంటోంది. ఒంటరిగా, జులాయిలా తిరిగే యువకులను రవాణాకు ఉపయోగించుకుంటోంది. గంజాయిని చిన్నచిన్న పొట్లాలు, లిక్విడ్, చాక్లెట్లుగా మార్చి యువతకు, విద్యార్థులకు అమ్ముతున్నారు. ఎక్కువగా ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల యువతనే వీరు లక్ష్యంగా చేసుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సందర్భాల్లో ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు గంజాయి సేవిస్తూ పోలీసులకు చిక్కారు. కొన్నిచోట్ల రాజకీయ పలుకుబడితో కేసు నుంచి వారు తప్పించుకున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. గత జగన్ ప్రభుత్వ హయాంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ప్రస్తుత ప్రభుత్వ హయాం లోనూ పరిస్థితిలో పెద్దగా మార్పు కానరావడంలేదు. మేము అధికారంలోకొస్తే గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతాం అని టిడిపి అధినేత చంద్రబాబు చెప్పుకొచ్చారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర అయినా గంజాయికి అడ్డుకట్ట పడడంలేదు. గత ప్రభుత్వం లో మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకాయి. వాటి మూలాలను గుర్తించి నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్యరహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి. ఇప్పటికీ గంజాయి మాఫియా రెచ్చిపోతోందనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు పాలకపక్షం లోని కొందరి అండదండలే కారణమని ప్రచారం జరుగుతోంది. తాజాగా నెల్లూరు ఘటన దీనికి పరాకాష్టగా చూడాలి. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం దారుణంకాక మరోటి కాదు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ప్రధాన హంతకుడు జేమ్స్ ఇంటిని వారు దగ్ధం చేశారు. నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్‌డిటి కాలనీలో పెంచలయ్య ఉంటున్న వీధిలోనే జేమ్స్ కుటుంబం ఉంటోంది. జేమ్స్ అక్క అరవ కామాక్షి గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలకు యువకుల ను ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో పెంచలయ్య తన స్నేహితులతో కలిసి గంజాయి అమ్మకాలు, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కామాక్షి తమ కాలనీకి రావద్దంటూ స్థానికులు నిర్ణయం చేశారు. దీంతో, కక్ష పెంచుకున్న జేమ్స్ మరికొందరితో కలిసి పెంచలయ్య ను హత్య చేశారని స్థానికులు చెబుతున్నారు. గంజాయిని అమ్మవద్దంటే చంపేస్తారా? అంటూ స్థానిక మహిళలు, యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వస్తే వారే దీనిపై పోరాడుతారు. వారే సమాచారం ఇస్తారు. ఇక తెలంగాణలోనూ ఇటీవల ఈగిల్ టీమ్ దాడులు పెంచింది. పెద్ద ఎత్తున దాడులు చేస్తూనే ఉంది. ఇటీవల ఢిల్లీలో కూడా దాడులు చేసింది. అయినా మత్తు మాఫియాదే పైచేయి అవుతోంది. దీనిని కఠినంగా అణచివేయాలి. అందకు చిత్తశుద్ధితో కృషి చేయాలి. రవాణా జరుగుతున్న తీరును గుర్తించి మాటువేయాలి. విశాఖ నుంచి గంజాయి సరఫరా అవుతోంది. భద్రాచలం ఏజెన్సీ నుంచి కూడా వస్తోంది. ఈ రెండు ప్రాంతాల్లో గజాయి తోటలను ధ్వంసం చేస్తూ పోవాలి.

# రోజులు శుభకార్యాలకు బ్రేక్..

**పెళ్లికాని ప్రసాద్‌లకు బ్యాడ్ న్యూస్.. చాలా మంది పెళ్లెప్పుడు అంటే ఏడాది ఆఖరి మాసంలో చేసుకుంటున్నా అంటూ కొంతమంది.. వచ్చే ఏడాది మొదటి నెలలోనే పెళ్లి బాజా పెట్టేస్తా అని మరికొంత మంది చెప్పు కొస్తుంటారు.. అలా చెప్పేవారికి, ఏడాది ఆఖరి మాసంలో, ఏడాది మొదటి మాసంలో వివాహాలు చేసుకునేవారికి ఇది బ్యాడ్ న్యూస్ ...హైందవ సంప్రదాయాల్లో ముహూర్తానికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు.. ముహూర్తం నిర్ణయించనిదే ఎటువంటి శు భకార్యక్రమాలకు పూనుకోరు..**



తాము తలపెట్టిన పని అంతా సజావుగా, సంతృప్తిగా జరగాలంటే ముహూర్తం చాలా ముఖ్యం అంటుంటారు.. అందుకే ప్రతీ శుభకార్యక్రమాలకు ముహూర్తానికి అంతటి ప్రాధాన్యతనిస్తారు..సాధారణంగా శుభకార్యాలు నిర్వహించాలంటే గురు బలం బాగా ఉండాలి. అలాగే సిరిసంపదలు, సంతోషాలకు శుక్ర బలం ఎక్కువగా ఉండాలి. అయితే మూఢమి సమయంలో ఈ రెండు గ్రహాలు బలహీనంగా తేజస్సు కోల్పోయి ఉంటాయి.. కాబట్టి ఎలాంటి శుభకార్యాలు నిర్వహించకూడదు అంటుంటారు..అందుకే ఈ మూఢమి ఉన్నన్నాళ్లూ ఎటువంటి శుభకార్యాలకు పూనుకోరు... అందుకే మీ అబ్బాయి పెళ్లెప్పుడు అని గనుక అంటే శూన్య మాసం కదండీ.. మూఢం వెళ్లాక ముహూర్తాలు పెట్టేస్తాం అంటుంటారు..మూఢమి అంటే శూన్యం లేదా చీకటి అని అర్థం. గురుడు లేదా శుక్రడు సూర్యుడితో కలిసి ఉండే కాలాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో ఆయా ప్రాంతాలను బట్టి మూఢమి లేదా మూఢం అని అంటుంటారు. నవగ్రహాల్లోని గురుడు, శు క్రుడు గమనం చేస్తున్న క్రమంలో సూర్యుడికి దగ్గరగా వచ్చినప్పుడు అవి తమ కాంతిని కోల్పోవడం ద్వారా చీకటి లేదా మూఢమి సంభవిస్తుంది. దీనినే శూన్యం అనికూడా అంటుంటారు.. ఇంకా వివరంగా చెప్పాలంటే సౌర కుటుంబానికి సూర్యుడు పెద్దగా చెబుతారు. సూర్యుడి శక్తి, కాంతి అనంతం. అలాగే గురుడు, శుక్రుడు ఇవి రెండూ శుభ గ్రహాలు. ఈ శుభ గ్రహాలు మూఢమి సమయంలో తమ తేజస్సును కోల్పోవడం వల్ల.. చీకటి రోజులుగా భావించి శు భకార్యాలను వాయిదా వేస్తుంటారు. అందుకే ఈ మూఢమి ఉన్నన్ని రోజుల్లో ఎలాంటి శుభకార్యాలు చేయరు. ఈ ఏడాది డిసెంబర్ 8వ తేదీ నుంచి శుక్ర మౌఢ్యమి (గురుడు, శుక్రుడు అస్తంగత్వం) ఏర్పడనుందని పండితులు చెబుతున్నారు. అంటే డిసెంబర్ ఎనిమిది నుంచి 2026 ఫిబ్రవరి 6 వ తేదీ వరకు ఈ శుక్ర మౌఢ్యమి కొనసాగుతుంది. అంటే సుమారు 61 రోజుల పాటు ఈ మూఢం ఉండనుంది. శ్రీవిశ్వావసు నామ సంవత్సరం మార్గశిర బహుళ చవితి నుంచి మాఘమాసం బహుళ పంచమి వరకు ఈ శుక్ర మౌఢ్యమి కొనసాగుతుంది.. ఈ శుక్ర మౌఢ్యమి లో వివిధ పంచాంగాల్లో గణితాలలో తేడా వల్ల సూర్య గమనానికి దగ్గరగా గురుడు గాని శుక్రుడు గాని రావడం మూలంగా శుక్ర మౌఢ్యమి గాని గురు మౌఢ్యమి గాని ఏర్పడుతుంది. కొంతమంది 12 డిగ్రీలు గాను కొంతమంది 10 డిగ్రీలు గాను కొంతమంది 8 డిగ్రీలు గాను గ్రహించడం వల్ల ఈ తేదీలలో తేడాలు వస్తున్నాయి. కచ్చితంగా భారత ప్రభుత్వ ఆమోదిత దృక్ గణితము గ్రహించడం శాస్త్ర సమ్మతము..కనుక ఈ శు క్ర మౌఢ్యమిలో వివిధ పంచాంగాల్లో వివిధ రకాలుగా డేట్లు రావడం జరిగిందంటున్నారు. ఈ మూఢమి సమయంలో పెళ్లిచూపులు, నిశ్చితార్థం, వివాహం, ఉపనయనం, నూతన గృహప్రవేశం, యజ్ఞాలు, దేవతా విగ్రహ ప్రతిష్ఠలు, వాహనం, ఇల్లు వంటివి కొనడం, బోర్లు వేయించడం, పుట్టువెంట్రుకలు తీయించడం, చెవులు కుట్టించడం, కొత్త వ్యాపారాలు ప్రారంభించడం, తీర్థయాత్రలకు వెళ్లడం,కొత్త ప్రయాణాలు ప్రారంభించడం, పదవీ ప్రమాణ స్వీకారం వంటివి చేయకూడదని పండితులు చెబుతున్నారు. మూఢమి ఉన్నా యథాతథంగా జరుపుకునే వాటిలో సీమంతం, నూతన వస్త్రాలంకరణ వంటి వాటికి ఈ మూఢమి వర్తించదు. ఈ కార్యక్రమాలకు నమ్మకమైన పండితులను సంప్రదించి నిర్వహించుకోవచ్చంటున్నారు పండితులు. అలాగే కొన్ని అనివార్యమైన, నిత్య కర్మలకు ఈ మూఢమి దోషం వర్తించదు. వాటిలో ప్రధానంగా రోజువారీ ప్రయాణాలు, నిత్యపూజ, అభిషేకం, నవగ్రహ శాంతి, సీమంతం, నామకరణం, అన్నప్రాశన వంటి కార్యక్రమాలు, చాతుర్మాస్య వ్రతాలు వంటివి ఈ శుక్ర మౌఢ్యమి రోజుల్లో వచ్చినా కూడా నిరభ్యంతరంగా చేసుకోవచ్చంటున్నారు.

# జిల్లాలో రహదారి భద్రతకు పటిష్టమైన చర్యలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌లి



భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 20: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జనవరి నెలలో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాలపై రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రహదారి ప్రమాదాల కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతుండటంతో పాటు పలువురు గాయాల పాలవుతున్నారని, దీని వల్ల బాధిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ యజమాని మృతి చెందితే అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల బాధలు వర్ణనాతీతమని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నందున వాటి నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రవాణా, పోలీస్, అబ్కారి, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు సమన్వయంతో జనవరి నెలలో నిర్వహించనున్న రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో రహదారి భద్రతకు సంబంధించి చేపడుతున్న చర్యలపై వివరించారు. జిల్లాలో రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి, ప్రమాదాల నివారణకు అవసరమైన స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రహదారుల వెంట ఏర్పడే గుంతలను పూడ్చేందుకు గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్మికుల ద్వారా ఎప్పటికప్పుడు మరమ్మత్తుల కార్యక్రమం చేపడుతున్నామని వెల్లడించారు. జిల్లాలో రహదారులపై ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాల నివారణకు సిసి కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులను గుర్తించి తగిన చర్యలు తీసుకునేలా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే విధంగా తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా నూతనంగా మూడు బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందని, రహదారి ప్రమాదాల సమయంలో బాధితుల ప్రాణాలను కాపాడడంలో ఇవి కీలక పాత్ర పోషించనున్నాయని ఆయన అన్నారు.ఽజనవరి నెలలో నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం తీసుకురావడానికి అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

చౌటుప్పల్. డిసెంబర్ 20. క్రైమ్ మిర్రర్ : చౌటుప్పల్ మండలం మసీదు గూడెం గ్రామానికి చెందిన పలువురు బి.ఆర్. ఎస్ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ లు వారికి శనివారం లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా మారిందని, మునుగోడు నియోజకవర్గం లో అత్యధిక సర్పంచ్ స్థానాలు గేలుసుకోవడం జరిగిందని అన్నారు. విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.త్వరలో రాజగోపాల్ రెడ్డి మంత్రి కాబోతున్నారని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బక్క లింగస్వామి, బక్క రమేష్, బక్క మహేష్, భక్త శ్రీనివాస్, బక్క మహేష్, బక్క ధనుంజయ, బక్క నవీన్, బక్క దాసు, రాచపాక బుచ్చయ్య, జిల్లెల ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు గూడెం సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాటేపల్లి నవీన్,మాజీ మున్సిపల్ లో ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్,మాజీ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగుదాల రమేష్ గౌడ్, మసీదు గూడెం ఎన్నికల ఇంచార్జ్ కంచరకుంట్ల రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, సాయి ,గణేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన కొత్తల్ల బలరాం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ నిజాముద్దీన్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసానిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచ్ దేశం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ విజయ డైరీ చైర్మన్ పురం రాంరెడ్డి వార్డు సభ్యులు కిషోర్, డొక్క మల్లేష్, కంకల జంగమయ్య, తాండ్ర తిరుపతి బిఆర్ యస్ పార్టీ యువ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు

- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.
- భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం.



భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 20 : భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజుపేట, జగదీశ్ కాలనీల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో భద్రాచలం పోలీసులు నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 300 ఇండ్లలో సోదాలు నిర్వహించి సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 66 ద్విచక్ర వాహనాలను, 05 ఆటోలను,ఒక ట్రాలీను సీజ్ చేసారు. 85 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాదీనం చేసుకుని, సంభంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. అనంతరం కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏఎస్పీ విక్రాంత్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం, కోడిపందాలు, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైన దన్నారు .అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సైలు తిరుపతి, స్వప్న, సతీష్, శ్యామ్, సీఆర్పిఎఫ్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

- చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ గురువారావు



చౌటుప్పల్.డిసెంబర్ 20. క్రైమ్ మిర్రర్ : ఆధునిక గణిత శాస్త్ర ఆది గురువు శ్రీనివాస రామానుజం జయంతి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలు విద్యార్థిని విద్యార్థినుల ప్రతిభను వెలికితీయడానికై రామానుజన్ ఒలంపియాడ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ 2025 ను ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం పరీక్షలు నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా పరీక్ష ప్రశ్నాపత్రాలను మండల విద్యాధికారి గురువారావు హాజరై వారి చేతుల మీదుగా ఆవిష్కరించి పరీక్షలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇలాంటి పరీక్షల ద్వారా విద్యార్థులలోని సృజనాత్మకతను, సమయస్ఫూర్తిని, జ్ఞాపక శక్తిని విద్యార్థులు పెంపొందించుకోవచ్చునని తెలిపారు. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవటం విద్యార్థుల తమ బాధ్యతగా గుర్తించాలన్నారు. ఈ ప్రశ్న పత్రాల వలన విద్యార్థులకు అవగాహన వస్తుందని 100 ప్రశ్నలు,100 మార్కులు ప్రశ్నాపత్రాలలో ఉండడం వలన విద్యార్థులు ముందు ముందు జరగబోవు పోటీ పరీక్షలకు ముందస్తు సంసిద్ధత కలుగుతుందని తెలిపారు. ఆ పరీక్షలకు ఓ.ఎమ్.ఆర్ షీట్ ఇవ్వడం ట్రినిటీ పాఠశాలకే చెల్లిందని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. అనంతరం ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణరావు మాట్లాడుతూ... నేడు నిర్వహించిన పరీక్ష ఫలితాలను డిసెంబర్ 22 సోమవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా వెల్లడించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానోత్సవం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, గణిత శాస్త్ర అధ్యాపకులు శివరాణి, శ్రీవాణి,రవీంద్ర,విజయ్ కుమార్,సౌజన్య, నీరజ,అవనిజ సామాన్య శాస్త్ర అధ్యాపకులు మాలిక్, రమేష్, శ్రీహరి, సంధ్యారాణి పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని సన్మానించిన బీసీ సంక్షేమ యువజన సంఘం నాయకులు

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 20(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచిగా భారీ మెజార్టీతో విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంలోని వారి నివాసంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి లను ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ. ఈ సందర్భంగా గణం నరసింహ కురుమ మాట్లాడుతూ మా మిత్రుడు క్లాస్ మెంట్ అయిన ఉప్పల లింగస్వామి గత ఎన్నికల్లో నారాయణపురం సర్పంచిగా పోటీ చేసి ఒక్క ఓటుతో ఓడిపోవడం జరిగింది. అయినప్పటికీ ఆయన మొక్కవోని ధైర్యంతో నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ అనేక సేవా, సహాయ, సహకారాలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలలో ఉన్న వారికి నేనున్నా అంటూ ముందుకు వచ్చి వారికి ధైర్యాన్ని కలిగిస్తూ సహాయ సహకారాలు చేయడం వల్లనే ఇప్పుడు జరిగినటువంటి ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ ఓట్లు వేసి గెలిపించుకున్నారని ఆయన అన్నారు. ఈ సర్పంచి పదవితో మరింత బాధ్యత పెరిగిందని గతంలో గానే రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉండి నారాయణపురం గ్రామాన్ని అభివృద్ధి దిశగా ప్రయాణించేలా తమ కార్యక్రమాలు నిర్వహించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అనంత చంద్రశేఖర్ గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాలకూరి కిరణ్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకింది స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## పర్యావరణ పరిరక్షణలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సేవలు ప్రపంచానికి ఆదర్శం

- అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు జయంత్ చల్లా, సతీష్ రెడ్డి
- గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లీలా లక్ష్మా రెడ్డి
- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మా రెడ్డి

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: పర్యావరణ పరిరక్షణలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సేవలు ప్రపంచానికి ఆదర్శంగా ఉన్నాయని అమెరికా తెలుగు సంఘం (ఆటా) ప్రతినిధులు తెలిపారు. శనివారం కడ్తాల్ మండలం అన్మాస్పల్లి గ్రామపరిధిలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎర్త్ సెంటర్ ను సందర్శించారు.కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు చైర్మన్ లీలా లక్ష్మా రెడ్డి పర్యావరణం కోసం సంస్థ పనితీరు మరియు పర్యావరణ పరిరక్షణలో అమలు చేస్తున్న నూతన పద్దతులను ఆటా ప్రతినిధులకు తెలియజేసారు.15 సంవత్సరాలుగా కేంద్రంలో నిర్వహిస్తున్న విత్తనోత్పత్తి పద్ధతులు,సేంద్రియ ఎరువుల ఉత్పత్తిపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో గ్రామాల వారిగా ప్రజాప్రతినిధులు అందరూ ఏకం కావాలని, రాబోఏ రోజులలో ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించే విధంగా ప్రణాళికలు రచించాలని కోరారు. ఆటా ప్రతినిధులు మరియు ఎర్త్ సెంటర్ నిర్వాహకులు సంయుక్తంగా కలిసి పర్యావరణ పరిరక్షణకు బాటలు వేయాలని,కలిసి పనిచేయాలనే అవగాహనకు రావడం సంతోషంగా ఉందని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫర్ రెవల్యూషన్ చైర్మన్ లీలా లక్ష్మా రెడ్డి,ప్రొఫెసర్ దిలీప్ రెడ్డి,ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా,ప్రెసిడెంట్ ఎలెక్ట్ సతీష్ రెడ్డి,ప్రతినిధులు రామకృష్ణ ఆల, కిశోర్ గూడూరు,నర్సింహ్మా రెడ్డి,కాశి కొత్త, నర్సి రెడ్డి,సాయి సూదిని తదితరులు పాల్గొన్నారు.

## పుప్పాల యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ సంతోష్ యాదవ్.

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన, టీడీపీ నాయకులు పుప్పాల యాదయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, వల్లంల సంతోష్ యాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, దహన సంస్కారాల కొరకు పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. అనంతరం లక్ష్మమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సానుభూతి వ్యక్తపరచిన ఆయన, కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పి, మనోధైర్యం కలిగించాలని భగవంతుడిని కోరుకున్నారు. ఆయన వెంట వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్ జీ బిల్లు గ్రామీణ భారతానికి మరణ శాసనం

- 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలి
- జీ రామ్ జీ 2025 బిల్లును వెంటనే రద్దు చేయాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకుల (వక్తల) డిమాండ్



**భువనగిరి, డిసెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ-2005 చట్టాన్ని రద్దుచేసి కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన " వికసిత్ భారత్, గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవితా మిషన్, జీ రామ్ జీ బిల్లును తీసుకువచ్చి గ్రామీణ భారతానికి మరణ శాసనం రాశారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం 2005 - మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించి, జీ రామ్ జీ 2025 బిల్లును వెంటనే రద్దు చేయాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, టి.పి.సి.సి రాష్ట్ర కార్యదర్శి తంగపల్ల రవికుమార్, పిఎంసి రాష్ట్ర కార్యదర్శి సురుపంగ శివలింగం, బి.ఎస్.పి రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను కొనసాగించాలని, మోడీ ప్రభుత్వం తెచ్చిన జీ రామ్ జీ బిల్లును రద్దు చేయాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన " రౌండ్ టేబుల్ " సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గ్రామీణ పేదల అభ్యున్నతికి, ఉపాధికి ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదలకు ఎంతో ఉపయోగపడ్డదని అన్నారు. గ్రామీణ సంక్షోభ సమయాల్లో కూడా ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషించిందని అన్నారు. దేశవ్యాప్తంగా 30 కోట్ల మందికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడం తగదని విమర్శించారు. కొత్త చట్టంలో పనికి హామీ లేదని, చెల్లింపులకు బాధ్యతకు కూడా లేదని, ఈ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వము తమ ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరించడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ కొత్త చట్టం అమలు అయితే ఉపాధి హామీలో ఉన్న పథకాలు, నిబంధనలు, మార్గదర్శకాలు అన్ని రద్దవుతాయని ఆవేదన వెలిబుచ్చారు. కొత్త చట్టం ప్రకారం అమలు చేసే పతకము కేంద్ర ప్రాయోజిత పథకం తప్ప ఇది ప్రజలకు ఉపయోగపడదని, ఇది మొత్తం కేంద్రం చేతిలో ఉంటుందని, ఏ రాష్ట్రానికి ఎంత నిధులు ఇవ్వాలని ఇవ్వకూడదు నిర్ణయం చేసే అధికారం కూడా కేంద్రానిదే ఉంటుందని అన్నారు. 90 శాతం బాధ్యతగా గత చట్టంలో ఉంటే 60 శాతానికి కుదించారని, కూలీల ప్రాధాన్యత తగ్గించి యంత్రాలకు, మెటీరియల్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. మోడీ ప్రభుత్వము గత పది సంవత్సరాలుగా ఈ చట్టానికి నిధులు తగ్గిస్తూ, త కొత్త జీవోలు తెచ్చి కార్మికులను భయభ్రాంతులకు గురిచేసిందని విమర్శించారు. ప్రధాని మోడీకి ఈ పథకము ఉండడం ఇష్టం లేదని అన్నారు. గాంధీజీని చంపిన గాడ్సే వారసులు ఆర్ఎస్ఎస్ మనువాద భావజాలంతో మహాత్మా గాంధీజీ పేరుతో ఉన్న చట్టాన్ని రద్దు చేయడం చాలా దారుణం అని అన్నారు. 2005 ఉపాధి చట్టానికి ఇప్పటి బిల్లు తేడా చూస్తే మోడీ రాజకీయ ఎజెండా ఏమిటో అర్థమవుతుందని ఇది గ్రామీణ భారతాన్ని ఆకలితో చంపే కుట్రగా అనిపిస్తుందని వారు అన్నారు. గ్రామీణ ఉపాధి పని దినాలకు ఉపాధి చట్టం ద్వారా కొంతమేరకైనా పని దొరికిందని వ్యవసాయ పనులు వేతనాలపై సానుకూల ప్రభావం కలిగించిందని కూలి రేట్లు పెంచుకోవడానికి శక్తి వచ్చిందని అన్నారు. పురుషులతోపాటు మహిళలకు కూడా వేతనాలు సమానంగా ఇచ్చారని అన్నారు. కానీ జీ రామ్ జీ చట్టంలో అనేక లోపాలతో గ్రామీణ పేదల యొక్క ఉపాధిని తగ్గించడం, చట్టాన్ని ఎత్తివేయడం, పని లేకుండా చేయడం, రాష్ట్రాల హక్కులను హరించడం లాంటివి చూస్తుంటే గ్రామీణ పేదలకు ఉపాధి లేకుండానే చేయాలని ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం చూస్తున్నదని కార్పోరేట్ శక్తులు తప్ప పేదలు కార్మికులు అసంఘటి కార్మికులు రైతాంగము ఈ ప్రభుత్వానికి అంటి ముట్టనట్టు ఉన్నదని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం, జీ రామ్ జీ బిల్లు రద్దు కోసం ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్, టెక్నికల్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షులు కొండమడుగు రమేష్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కొమటిరెడ్డి చంద్రారెడ్డి, తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కాషపాక మహేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎల్.ఎచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, చీమల కొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యండి సలీం, వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ సభ్యులు సిలివెరు ఎల్లయ్య, కొండపురం యాదగిరి, బొల్లెపల్లి కిషన్, రాంబాబు, రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చిన సర్పంచ్

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని బక్క హేమ్లాతండా సర్పంచ్ గుగులోతు కృష్ణ నాయక్ ఈనెల 11వ తేదీన జరిగిన ఎన్నికల్లో ఓటర్లకు ఇచ్చిన వాగ్దానం త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతూ సొంత ఖర్చుతో శనివారం బోర్ బావి వేయించారు. బోర్ బావి సక్సెస్ కావడంతో తండావాసుల ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు బాధ్యతను గుర్తించి పనిచేస్తామని అన్నారు.మాటలకే పరిమితం కాకుండా పనులతో నమ్మకం కలిగించే విధంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా మూడ్ మోహన్ నాయక్ పాతులోతు రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ, ఎఫ్ టి ఎల్ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

**ఆర్ కే పురం చెరువు పరిధిలో హైడ్రా కూల్చివేతలు**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజిగిరి మండల పరిధిలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపడితే సహించేది లేదని మల్కాజిగిరి మండల గిర్దావర్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలో ని ఆర్కే పురం చెరువు సమీపంలోని సర్వే నంబర్ 243లో గల సుమారు 700 గజాల స్థలాన్ని ఒక వ్యక్తి ఆక్రమించి, రేకులతో బౌండరీ నిర్మిస్తున్నట్లు స్థానికులు విక్రమ్, శ్రీరామ్,గోవర్ధన్, ముఖేష్, అంటోని, లక్ష్మణ్, రాజేష్ గౌడ్ లు తహసీల్దార్ కి ఫిర్యాదు చేశారు. స్పందించిన మల్కాజిగిరి తాహసిల్దార్ సీతారాం వెంటనే కార్యాలయ సిబ్బంది ని పంపి, హైడ్రా సిబ్బంది తో కలిసి చెరువు శిఖం భూమిలో నిబంధనలకు విరుద్ధంగా వేసిన రేకుల బౌండరీలను హైడ్రా సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా గిర్దావర్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. చెరువుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉందని, ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే అధికారులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు సూచించారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఈ ప్రభుత్వ, ఎఫ్ టి ఎల్ భూములను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు హైడ్రా సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బ్యాగులు, పెన్నులు ప్యాడ్లు పంపిణీ

**కోదాడ, డిసెంబర్ 20: క్రైమ్ మిర్రర్ :** మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బర్త్ డే సందర్భంగా వైయస్సార్ యూత్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకి 150 స్కూల్ బ్యాగులు, ప్యాడ్లు, పెన్నులు విద్యార్థులకి భోజనం సౌకర్యాలను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య పాల్గొని విద్యార్థులకు బ్యాగులు, ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యూత్ సభ్యులను అభినందించారు. గ్రామంలో విద్యను బలోపేతం చేయడానికి యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి చినకోటయ్య, ఆదిరెడ్డి, పిడమర్తి కరుణ ఉపేందర్, కాసాని శ్రీను, కాసాని సత్యం, గడ్డం రామిరెడ్డి, చెన్నారెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, గౌతమ్ రెడ్డి,విజయమ్మ, పుష్ప, గోవర్ధన్ రెడ్డి, కోటిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, సామ్రాజ్యం, సంతోషం, ఆసానమ్మ, సంధ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.







## బాలానగర్ లో ఘనంగా ముదిరాజ్ జెండా పండుగ

- ముదిరాజ్ లు అందరూ ఏకతాటిపై ఉండి ఐక్యతను చాటుకోవాలి
- బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్

**బాలానగర్, డిసెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ బస్తి దగ్గర ముదిరాజ్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులు జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం సభ్యులు ఏకతాటి పై ఉండి ప్రతి రంగాలలో ముదిరాజులు అగ్రస్థానంలో ఉండాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజుల ఐక్యత చాటి రాజ్యాధికారాన్ని దక్కించుకోవాలని అన్నారు. ముదిరాజులకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పోరాడుతానని ఆకుల నరేందర్ తెలిపారు.

## గౌతమి నగర్ కాలనీలో సమస్యలపై అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీ లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులతో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కాలనీ వాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలసి కాలనీ లో పర్యటించి ప్రతి చిన్న సమస్య గురించి చర్చించి, వెంటనే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, జలమండలి మేనేజర్ విలియమ్స్ వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సూపర్వైజర్ నరేంద్ర, సిబ్బంది, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వాసులు పాల్గొన్నారు.

## నూతన రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు ఎన్నిక

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 20:** నూతనముగా ఎన్నికయిన రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తుంబురూ సునీల్ రెడ్డి, ప్రసాద్ లకు శుభాకాంక్షలు తెలియజేసిన టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గం



## 22 న గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**ప్రతి జీపీకి ఒక మండల ప్రత్యేక అధికారి కేటాయింపు**



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ పంచాయితీ కార్యదర్శులు ఈ నెల 22వ తేదీన గ్రామపంచాయతీ మొదటి సమావేశం ఉదయం 11గంటలకు నిర్వహించాలని ఎంపీడీవో పి. సునీత ఆదేశించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి సంబంధించి హాజరు, మినిట్స్ రిజిస్టర్లను తప్పకుండా నిర్వహించాలన్నారు. సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారానికి గ్రామపంచాయతీకి ఒక మండల ప్రత్యేక అధికారిని కేటాయించినట్లు ఆమె తెలిపారు. గ్రామాల వారిగా ప్రత్యేక అధికారి వివరాలు అలుగునూరు మహేందర్ ( ఏ ఈ), బక్క హేమలతతండ సాయి సింహ (ఏఈ హౌసింగ్), బిక్కుమల్ల వంశి రాజ్ (డిటి), చిల్పకుంట్ల ఉదయ్ కుమార్ (ఏఈఈ ఆర్డబ్ల్యూఎస్), దిర్శనపెల్లి కళ్యాణ్ ( ఏఈఈ పిఆర్), కొత్త తండా సంధ్యారేఖ ( సీనియర్ అసిస్టెంట్ పిఆర్), లింగంపల్లి లక్ష్మయ్య (ఈసి), మాచనపెల్లి రాములు నాయక్ (ఎంఈఓ), మిర్యాల పి.సునీత( ఎంపీడీవో), నూతనకల్ మల్లారెడ్డి (ఎంఏఓ), పెదనెమిల శశికళ (ఎంపీఓ), సోమల తండా అసన్ అహ్మద్ ( ఆర్ఐ), టీక్యతండ రవికుమార్ (పశు వైద్యాధికారి), తాళ్ల సింగారం శ్రీనివాసరావు ( తాహసిల్దార్), వెంకేపల్లి పివి రామకృష్ణ (సీనియర్ అసిస్టెంట్ పి ఆర్), ఎడవెల్లి మామిడి శ్రీరాములు (ఏపీవో), ఎర్రపహాడు చరణ్ ( సిహెచ్ఓ) ఉన్నారు.

## ఆశలతో ఆన్లైన్ పేరుతో వెట్టి చాకిరి నీ, వేధింపులను అరికట్టాలి – సీఐటీయూ

**బాలానగర్, డిసెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల బాలానగర్ పిహెచ్సి ముందు ఆశలు నిరసన కార్యక్రమం చేశారు. ఈ మధ్యకాలంలో కొత్తగా చేరిన ఆశలకు ఎలాంటి శిక్షణ ఇవ్వకుండా పనులు చేపిస్తున్నారు. కానీ జాతీయ ఆరోగ్య మిషన్ మార్గదర్శకాల ప్రకారం, ఆశాలకు ప్రారంభ, కాలానుగుణ శిక్షణ తప్పనిసరిగా ఇవ్వాలి. పైగా ఆశ వీధులలో ఆన్లైన్ పనులు లేవు, కానీ ఆశాలతో ఆన్లైన్ పనులు చేపిస్తున్నారు. ఇలా ప్రశ్నించిన పాపానికి ఏఎంసీ టార్గెట్ల పేరిట ఆచాలని టార్గెట్ చేసి వారి అక్టోబర్ నెల మొత్తం పార్థసా కాలనీ జీరో చేసి ఏడు మందికి ఎలాంటి పార్వతీశం రాకుండా చేశారు. అంతేకాకుండా ఏఎన్సులు చేయకుంటే ఉద్యోగం తీసేస్తామని బెదిరింపులకు పాల్పడడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఆశాలు కోవిడ్ సమయంలో పేద ప్రజలకి కరోణ బారిన పడకుండా వారి ప్రాణాలను లెక్కచేయకుండా సేవ చేసిన వీర వనిత లను వేదించడం వినలేని బూతులు తిట్టడం ఆలా చేసిన వారికె మద్దత్తు గా అధికారులు ఉంటూ ఆశలను వేదిచడం బాధాకరం. వారి పై చర్యలు తీసుకోవాలని 7 మంది ఆశలకు అక్టోబర్ నెల పారితోషకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీ ప్రకారం కనీస వేతనం 18,000 ఆశలకు ఇవ్వాలని, ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం నీ కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఆశ వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రేవతి, ఆశ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉన్నికృష్ణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐ. రాజశేఖర్, జిల్లా అధ్యక్షులురాలు అనిత, సబియా, విజయ లక్ష్మి, భాగ్య లక్ష్మి, సోమలత పాల్గొన్నారు.



# విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు





- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ
- ప్రభుత్వ పాఠశాలల్లో అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారు
- డీఈవో సత్యనారాయణ

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** విద్యార్థులే దేశానికి పట్టుబొమ్మలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. జయశ్రీ తెలిపారు. క్రమశిక్షణ, సమయస్ఫూర్తితో మెలిగి ఏకాగ్రతతో విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు ఆమె ఉద్భోదించారు. రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి, డీఈవో సత్యనారాయణలతో కలిసి 9 జెడ్పి పాఠశాలలకు చెందిన 321 మంది పదో తరగతి విద్యార్థులకు రూ.1.80 లక్షల విలువైన స్నాక్స్, నీళ్ల సీసాలు, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు ఆమె చేతుల మీదుగా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న 10వ తరగతి విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు రిలయబుల్ ట్రస్ట్ ముందుకొచ్చినందుకు అభినందనలు తెలిపారు. పోషకాహారంతోనే ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. డిఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ, చదువు సంస్కారం నేర్పుతోందని తెలిపారు. పన్నెండేళ్ల కాలం లక్ష్యసాధన కోసం పట్టుదలతో విద్యాభ్యాసం చేస్తే జీవితమంతా సంతోషంగా ఉండవచ్చునని తెలిపారు. ఇప్పుడు చదువు నిర్లక్ష్యం చేస్తే జీవితమంతా చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, వారి విజ్ఞానాన్ని వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఉద్బోధించారు. ఎంపీడీవో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థుల సమస్యలను తాను ప్రత్యక్షంగా చూస్తున్నానని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి మాట్లాడుతూ, తాను ప్రభుత్వ నవోదయ విద్యా లయంలో చదువుకున్నానని తెలిపారు. తల్లిదండ్రులకు గర్వకారకులుగా పిల్లలు ఎదగాలని సూచించారు. "నీలాగా నీ పొరుగు వాడిని ప్రేమించు. నీకున్న దాంట్లో పదిమందికి సహాయపడు" అని చర్చి ఫాదర్ చెప్పిన బోధనను నా గుండెలో పదిలపరుచుకుని, నా మిత్రులతో కలిసి రిలయబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు, వృద్ధులకు, అనాధలకు, నిర్భాగ్యులకు సహకారం అందిస్తున్నామ ని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. జెడ్పి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, దీపా జోషి, హనుమంతు, ఉదయ, అశోక్, రఘుమారెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూరు శాతం హాజరు ఉన్న విద్యార్థులకు డీఈవో బహుమతులు అందజేశారు.






# మూత పడ్డ సూపర్ మాక్స్ కంపెనీలో విలువైన యంత్రాలు మాయం..

- భారీ చోరీ జరిగినట్లు గుర్తింపు..
- ఆందోళన చెందుతున్న కార్మికులు..
- జీడిమెట్ల పీఎస్.లో ఫిర్యాదు చేసిన కార్మిక నాయకులు..
- విలువ రూ 50 కోట్లకి పైగా ఉంటుందని ప్రాథమిక వెల్లడి..

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని సూపర్ మాక్స్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ లో రూ.కోట్ల విలువైన యంత్ర సామాగ్రి చోరీకి గురైందని,ఈ మేరకు కార్మికులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో కార్మికులు ఫిర్యాదు చేశారు.ఈ పరిశ్రమ మూడేళ్ల క్రితం మూతపడిందని,ప్రస్తుతం ఎన్.సి.ఎల్.టి (నేషనల్ కంపెనీస్ లా ట్రిబ్యునల్) పరిధిలో ఉంది.బ్లేడ్స్ తయారు చేసే యూనిట్ యంత్ర మిషినరీ లు మొత్తం మాయమైనట్టు కార్మికులు ఫిర్యాదులో పేర్కొన్నారు.జీడిమెట్ల సిఐ.గడ్డం మల్లేష్ ఆదేశాల మేరకు క్రైమ్ సిబ్బంది పరిశ్రమను కార్మికులతో కలిసి పరిశీలించారు.దాదాపు పది లారీల్లో పట్టే అంత యంత్రాలు మాయమైనట్టు ప్రాథమికంగా గుర్తించారు.ఈ కంపెనీలో యజమాన్యానికి కార్మికులకు మధ్య కోర్టులో వివాదం నడుస్తుంది.బకాయిలు చెల్లించాలని కార్మికులు లేబర్ కోర్టును ఆశ్రయించారు.ఈ క్రమంలో విలువైన యంత్రాలు మాయం కావడం చర్చనీయాంశంగా మారింది.కంపెనీ సెక్యూరిటీ కి తెలియకుండా యంత్రాలు బయటకు ఎలా వెళ్లాయని యూనియన్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.కాగా కార్మికులు ఇచ్చిన ఫిర్యాదును అధికారికంగా తీసుకోవడానికి తమకు అనుమతి లేదని జీడిమెట్ల సిఐ.గడ్డం మల్లేష్ తెలిపారు.ఎన్సిఎల్టి అధికారులు సోమవారం వచ్చి ఫిర్యాదు చేస్తామని తెలిపినట్టు పేర్కొన్నారు.మాయమైన యంత్రాల విలువ 50 కోట్లకు పైగా ఉంటుందని యూనియన్ జేఏసీ నాయకులు పేర్కొంటున్నారు.

# పల్లవి పాఠశాలలో ది అథ్లెటిక్ సొసైటీ క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవం

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 20:** చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ సమీపంలో గల పల్లవి పాఠశాలలో ది అథ్లెటిక్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ది అథ్లెటిక్ సొసైటీ క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవ కార్యక్రమం లో టీపీసీసీ అధ్యక్షులు "బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మురళి కృష్ణ తో పాటు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పల్లవి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నాగార్జున నగర్ కాలనీకి మౌలిక వసతుల కల్పనకు కృషి

**రూ.20 లక్షల నిధులతో నాగార్జున కాలనీలో రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ సతీష్ గౌడ్**

**బాలానగర్, డిసెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** నాగార్జున నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీ లో గతంలో చిన్న వర్షానికి కూడా కాలనీ జలమయం అయ్యేదని దానికి ముందు ప్రణాళికగా బద్దంగా గౌతమ్ నగర్ పైనుండి, ఎయిర్పోర్ట్ రోడ్డు నుండి వచ్చే వర్షపు నీరు ట్రెంచ్ ఏర్పాటు చేసి డైవర్షన్ చేయడం వలన 40% సమస్య పరిష్కరించబడిందని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలియజేశారు. ఆ తర్వాత గౌతమ్ నగర్ కి నాగార్జున కాలనీకి నాలుగు ఫీట్ల డౌన్ ఉండడంతో వర్షం వచ్చినప్పుడు వరద నీరు చేరి ఇళ్లలోకి నీరు చేరి సమస్య వస్తున్నందున కార్పొరేటర్ గతంలో అధికారులతో పర్యటించి రూ.20 లక్షల జిహెచ్ఎంసి నిధులు మంజూరు చేయించుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణ సహకారంతో రోడ్డు పనులు ప్రారంభించారు. మూడున్నర నుంచి 4 ఫీట్ల ఎత్తు పెంచడంతో గతం లో వరద వచ్చినప్పటికీ ముంపు గురి కాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నాగార్జున కాలనీలో అన్ని పనులు పూర్తి చేసినందుకు కాలనీవాసులు కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సత్యనారాయణ యాదవ్, సలావుద్దీన్, మాణిక్యం, ఖలీమ్, ఖలీల్, అస్లాం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రజక సర్పంచ్ లను సన్మానించిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకులు

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 20(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో రజక సర్పంచులను సన్మానించిన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకులు. నారాయణపురం సర్పంచ్ గా 3029 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచిన ఉప్పలవిజయలక్ష్మి లింగస్వామి ని, సర్వేల్ గ్రామ సర్పంచిగా 789 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన చిలకరాజు చందన రాజు ని, వాయిల్లపల్లి గ్రామ సర్పంచిగా 350 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ఐతరాజు సరళ చంద్రయ్య లను ఘనంగా సన్మానించిన తెలంగాణ రజక%ం% వృత్తిదారుల సంఘం నాయకులు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య చౌటుప్పల్ మండల మున్సిపల్ అధ్యక్షులు బాతారాజు రాజు యాదగిరి,కానుగు బాలరాజు, ప్రధాన కార్యదర్శి చామాకుర యాదయ్య,బాతరాజు దశరద, ఉపాధ్యక్షులు మాలిగే నరసింహ, బొల్లారం లక్ష్మీనారాయణ, కానుగు శివకుమార్, వెంకటేష్ పెదకంటి లింగస్వామి, బాతరాజు యాదయ్య, నారాయణపురం మండల కన్వీనర్ రాచకొండ రమేష్, పొన్నం మారయ్య, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు.



# కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణా కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20 (క్రైమ్ మిర్రర్):** కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించారు. పరిశ్రమల్లో భద్రతా విధానాల బలోపేతం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ల్యాబొరేటరీ భద్రతా ప్రమాణాలు, ఇండస్ట్రియల్ గ్యాస్ టెస్టింగ్, ఫైర్ సేఫ్టీ, అలాగే ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లపై ఈ కార్యక్రమంలో నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను వ్యవస్థబద్ధంగా మరియు ముందస్తుగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బోర్డు మెంబర్ అశోక్ పొడిశెట్టి పాల్గొని, భద్రతను కేవలం నిబంధనల పరిమితికి కాకుండా సంస్థ సంస్కృతిలో భాగంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, సంస్థ ఆస్తుల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణకు మేనేజ్‌మెంట్ నాయకత్వం మరియు ఉద్యోగుల చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ జనరల్ సెక్రటరీ ఎ. సూర్య ప్రకాశ్తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ హరి బుక్క, జి. జగదీశ్వరరావు, శ్రీ ఈ. తిరుపతి హాజరై పరిశ్రమలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన ఈహెచ్ఎస్ సమస్యలపై చర్చల్లో పాల్గొన్నారు. వారి పాల్గొనడం సాంకేతిక చర్చలకు మరియు పరస్పర అభిప్రాయాల మార్పిడికి మరింత విలువను చేకూర్చింది.దఅదేవిధంగా రీసస్టైనబిలిటీ లిమిటెడ్ సంస్థకు చెందిన వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ ఆపరేషన్స్) ఆర్.కె.వి. నటరాజ్, బేసిక్ ఎలిమెంట్స్ సంస్థ డైరెక్టర్ ప్రసాద్ నిస్టాలాతో పాటు వారి సంస్థల అంశ నిపుణులు ఈ



కార్యక్రమంలో పాల్గొని, పరిశ్రమల అనుభవాల ఆధారంగా ప్రాయోగిక అంశాలను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 80కి పైగా కంపెనీలకు చెందిన ఈహెచ్ఎస్ మరియు పర్యావరణ నిపుణులు, ల్యాబొరేటరీ సిబ్బంది, సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, అలాగే ఎస్ సి ఎం, హెచ్ ఆర్ విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు, పర్యావరణం మరియు సంస్థల ఆస్తుల రక్షణలో సమూహ బాధ్యత అత్యంత కీలకమని బలమైన సందేశంతో కార్యక్రమం ముగిసింది. పరిశ్రమల్లో ఈహెచ్ఎస్ ఉత్తమతను ప్రోత్సహించే విశ్వసనీయమైన, నమ్మదగిన మరియు ప్రభావవంతమైన వేదికగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ తన పాత్రను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ అధ్యక్షులు తపస్ సహా మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా సి ఈ పి ప్రయాణం విజయవంతంగా కొనసాగడానికి సహకరించిన పరిశ్రమలు, ఫ్యాకల్టీలు మరియు అంశ నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, సి ఈ పి లక్ష్యాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని అన్నారు.

# ప్రజలు కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలు జరుపుకోవడం హర్షనియం

**గ్రాండ్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ క్రీస్తు అపొస్తులీక్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పాస్టర్లు, స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ లోక రక్షకుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి చేసుకోవడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయుకులు, చర్చ్ పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
9393446188


# టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం,ఖమ్మం జిల్లా ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ )డిసెంబర్ 20 : ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్,వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో పని చేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ యూనియన్ కోశాధికారి వల్లపు వెంకన్న ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధిక సంఖ్యలో



మహిళా ఉద్యోగులు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఇట్టే కిరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో కేడర్లు, మహిళా ఉద్యోగులు ఉన్న అధిక సంఖ్యలో ఉద్యోగులను కలిగిన వైద్య ఆరోగ్యశాఖలో సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి టీఎన్జీఓస్ యూనియన్ ద్వారా కృషి చేస్తామని తెలియజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెడికల్ డిపార్ట్మెంట్ కి చెందిన వారు ఉండటం డిపార్ట్మెంట్లోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందు ఉండే జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు గారికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, లలిత కుమారి, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్ర శేఖర్, రాధికా రెడ్డి, అర్గనైసింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, మహిళా విభాగం కన్వీనర్ బి. వి సుబ్బమ్మ టీఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి,వివిధ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య, జాబిశెట్టి శ్రీనివాసరావు,గుర్రం శ్రీనివాసరావు అనంత రాములు, నెల్లూరి రవి, ముఖీద్ టీఎన్జీవోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతన టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం, ఖమ్మం జిల్లా బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

## పాత్రికేయునికి భారత రాజ్యాంగ ప్రతిని ఆంగ్ల అనువాద పత్రం బహూకరణ



మందమర్రి టౌన్ డిసెంబర్20 క్రైమ్ మిర్రర్: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ కుమార్ భారత రాజ్యాంగ ప్రతిని ఇంగ్లీష్ అనువాదం పత్రం జర్నలిస్ట్ అనిల్ భగత్ కు బహుకరించారు.ఈ సందర్భంగా రేణుకుంట్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ యువజన సంఘం పేరిట అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జర్నలిస్ట్ గా ప్రయాణం సాగిస్తున్న అనిల్ సోదరసమానులు అని చిన్న వయసులో స్వచ్ఛంద సేవకుడిగా, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ గా,అనేక అవార్డుల అందుకోవడం తోపాటుగా కష్ట నష్టాలు చవిచూస్తున్నారు అని అన్నారు. పేదరికంలో మగ్గిపోతున్న ప్రజల సమస్యలే తన సమస్యగా భావిస్తూ ప్రజల కోసం పరితపించే అనిల్ భగత్ వార్తలకు ప్రజల నుండి అధికారులు ప్రజాప్రతినిధుల వరకు అనేకమంది అభిమానులు ఉన్నారు అని అన్నారు. ఆర్టికల్ 19 ప్రకారం ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్ ప్రెషన్ గురించి గళమెత్తె పత్రికా విలేకరులకు రాజ్యాంగం పట్ల సంపూర్ణ అవగాహన ఉండాలని ఆది వారికి వారి వృత్తికి మాత్రమే కాకుండా ఈ సమాజానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు.

## అర్చక ఉద్యోగుల సమావేశంను విజయవంతం చేయాలి



చౌటుప్పల్.డిసెంబర్ 20. క్రైమ్ మిర్రర్: అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగ ఉపేంద్ర శర్మ ఆదేశాల మేరకు ఈనెల 24 బుధవారం ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా, ధర్వేశి పురం గ్రామ పరిధిలోని కూసం ఉపేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసే అర్చక ఉద్యోగుల సమావేశమును విజయవంతం చేయాలని అర్చక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అర్చకులకు, సిబ్బందికి ఉన్న సమస్యలు పరిష్కారం కావాలంటే అర్చకులు, ఉద్యోగులు సంఘటితంగా ఉంటే పరిష్కారమవుతాయని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ, జనగామ జిల్లాల అర్చక ఉద్యోగుల జేఏసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటే సమస్యల పరిష్కారానికి మార్గం సులభం అవుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం దేవాలయ అర్చకుల, సిబ్బందిల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అర్చక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు, రాష్ట్ర అర్చక వెల్ఫేర్ బోర్డు మెంబర్ చిలకమర్రి శ్రవణ్ కుమార్ చార్యులు, జిల్లా జేఏసీ నాయకులు గాదె ఉమామహేశ్వరరావు, అలుగుబెల్లి సత్తిరెడ్డి వల్లూరి శివప్రసాద్ శర్మ, అర్చకులు ఎం మల్లేష్, సిబ్బంది ఎస్ లావణ్య, ఎం రాజమణి, బి చంద్రమ్మ, ఎస్ పద్మ, ఎం కలమ్మ, ఆర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## టెస్కో చేనేత వస్త్రంల ఎగ్జిబిషన్ సేల్స్ స్టాల్ ను ప్రారంభించిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు

ఖమ్మం(క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 20: తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ (ప్రభుత్వ రంగ సంస్థ) వారిచే ఈరోజు టిఎన్జీవోస్ భవన్, వీడీఓస్ కాలనీ నందు చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ స్టాల్ను టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన టెస్కో చేనేత కార్మికులకు తోడ్పాటుగా అత్యంత నాణ్యతతో కూడిన చేనేత వస్త్రముల అన్ని రకాల వస్త్రాలపై 30% నుండి 40% తగ్గింపు అవకాశం కల్పించారని, ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు ఉపయోగించుకోవాలని గుంటుపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్ సహాయ కార్యదర్శి భూస చంద్రశేఖర్, తాళ్లూరి శ్రీకాంత్, ఆయుష్ ప్రకాష్, ఐ.ఎస్.టీ.సి రాష్ట్ర నాయకురాలు పద్మ, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు భవాని మొదలగు వారు పాల్గొన్నారు.





## బైక్ ర్యాలీ ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్

ఖమ్మం(క్రైమ్ మిర్రర్): ఖమ్మం నగర కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన నాగండ్ల దీపక్ చౌదరి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల యుగంధర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ఖమ్మం నగర ప్రధాన వీధుల గుండా సాగుతూ, "జై కాంగ్రెస్" నినాదాలతో నగరమంతా హోరెత్తింది. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ఈ ర్యాలీ మరోసారి చాటిచెప్పిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగండ్ల దీపక్ చౌదరి, కమర్తపు మురళి, మొహమ్మద్ ఆత్రిఫ్, బాణాల లక్ష్మణ్, కుక్కల మహేష్, బెల్లంకొండ వాసు, నరాల నరేష్, మోహన్ నాయుడు, అల్లే సాయి కిరణ్, ఆల్ సాధ్, కస్తం ప్రసన్న తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఖమ్మం నగర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మరింత కృషి చేస్తుందని తెలిపారు.



## జర్నలిస్టుల హక్కులు-భద్రతే టిడబ్ల్యూజేఎఫ్ ( హెచ్- 2843) లక్ష్యం

ప్రెస్ క్లబ్ నుంచే సభ్యత్వ కార్యక్రమానికి శ్రీకారం

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ )డిసెంబర్ 20: జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, జీవన భద్రత, గౌరవాన్ని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ %-% హెచ్-2843) ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘంలో చేరారు. ఈ సందర్భంగా టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ కేవలం యూనియన్ మాత్రమే కాదని, ఇది జర్నలిస్టుల కుటుంబమని అన్నారు. వృత్తిలో ఎదురయ్యే ఒత్తిళ్లు, అవమానాలు, అనిశ్చిత పరిస్థితుల్లో జర్నలి స్టులకు అండగా నిలవడమే సంఘ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇక్కడ వ్యక్తిగత ద్వేషాలు, రాజకీయ రంగులు లేవని, జర్నలిస్టుల సమస్యలే కేంద్రబిందువని పేర్కొన్నారు. ఇతర యూనియన్లలో ఉన్న జర్నలిస్టులకు భరోసా ఇస్తూ, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. రాబోయే రోజుల్లో అక్రిడిటేషన్, సంక్షేమ పథకాలు, జీవన భద్రత వంటి అంశాలపై నిర్మాణాత్మక ఉద్యమాలు, శాంతియుత పోరాటాలు చేపట్టేందుకు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్యూల్, కందరబోయిన నాగకృష్ణ, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కుంభం రవికుమార్, ఈ. వెంకట రావు, ఎన్. స్వాతి, రాంబాబు, శిల్ప, శ్రీనివాస రావు, నక్క లక్ష్మయ్య, రామకృష్ణ, డి. రాంచందర్, బొల్లి రమేష్, పి. సంతోష్ కుమార్, గంటేల కుమార్, ఏ. వెంకట నరసింహారెడ్డి, గౌరవరపు జగదీష్, కొప్పు రావూరి రఘువీర్, కుక్కల నాగభూషణం, పర్సా వెంకట్ గౌడ్, దోర్నాల బాబు, షేక్ సిరాజుద్దీన్, ఇమ్మానుయేల్, ఎస్.కె. సొందు మియా, ఏ. మధు, కొండా శ్రీనివాస్, కరాటే వేణు తదితరులు పాల్గొని టిడబ్ల్యూజేఎఫ్ ( హెచ్-2843) కు సంఘీభావం ప్రకటించారు.

## పత్తి రైతులు హెల్ప్ డేస్కులను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్.డిసెంబర్ 20. క్రైమ్ మిర్రర్: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే పత్తి కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతులు పండించినటువంటి పత్తి పంటను అమ్ముకొనుటకు రైతులు ఇబ్బంది పడకుండా ఉండడానికి రైతులకు తమ సమీప మార్కెట్ యార్డులో, అలాగే పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి తమ సిబ్బందితో స్లాట్ బుకింగ్ చేయించడం జరుగుతుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శనివారం పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు.పత్తి రైతులు ఈ విషయాన్ని గమనించి మీసేవ కేంద్రముల వద్ద గాని, గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గాని స్లాట్ బుకింగ్ చేసుకోకుండా సీసీఐ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద ప్రతి శని, ఆది వారాలు, ప్రభుత్వ సెలవు దినాలలో తప్ప మిగతా రోజులలో ఏర్పాటు చేసిన హెల్ప్ డేస్క్ ల వద్ద స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. రైతులు పండించినటువంటి పత్తి పంటను దళారులకు అమ్ముకొని మోసపోకుండా నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రములకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు నమస్కారం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరును తొలగించినందుకు నిరసన

ఏఐసీసీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం: పామేనా భీమ్ భరత్.



చేవెళ్ల (క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 20: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును మార్చినందుకు డిసెంబర్ 21 న ఉదయం 10:30 నిమిషాలకు రంగారెడ్డి జిల్లా మొయి నాబాద్ మున్సిపాలిటీ పరిధి అజీజ్ నగర్ లోని మహాత్మా గాంధీ గారి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి సెక్రెటరీ చల్ల వంశీచంద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి, ఎమ్మెల్యేలు, పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు, మాజీ ఎంపీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ పాల్గొంటున్నారు. కావున మన చేవెళ్ల నియోజక వర్గం అన్ని మండలాల అధ్యక్షులు ,మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, సర్పంచు లు ఎంపీటీసీలు జెడ్పీటీసీలు, డివిజన్ ప్రెసిడెంట్లు, మహిళా విభాగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సెల్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేనా భీమ్ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ ధీరజ్ శర్మ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

ఖమ్మం (క్రైమ్ మిర్రర్): జాతీయ అధ్యక్షులు, అన్ వైసి మీ స్ఫూర్తిదాయక నాయకత్వం యువతలో కొత్త శక్తిని నింపుతుంది మరియు సంస్థకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుంది. సూత్రాలకు కట్టుబడిన, పోరాట మార్గం ద్వారా బలపడిన, మరియు సేవ పట్ల అచంచలమైన నిబద్ధతతో నడిచే రాజకీయాలే మీ నాయకత్వానికి నిజమైన గుర్తులు. సంకల్పాలు ఉక్కులా బలంగా ఉన్నప్పుడు, మార్గం వాటంతట అవే ఏర్పడతాయి యువశక్తి మేల్కొన్నప్పుడు, విధి కూడా రూపాంతరం చెందుతుంది. మీ ప్రగతిశీల ఆలోచనలు ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రతి సవాలులో మీ ధైర్యం ప్రకాశించాలని, మరియు మీ దార్శనికత యువతను ఒక న్యాయమైన మరియు ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించాలని దేవుడు మీకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు మరియు శాశ్వత విజయాన్ని ప్రసాదించుగాక. మీ ప్రయాణం ఎల్లప్పుడూ దేశం, సంస్థ మరియు యువత ప్రయోజనాల కోసం ముందుకు సాగాలి. రాబోయే కాలంలో మీకు మరింత ఉన్నతమైన బాధ్యతలు అప్పగించబడ తాయని మేము మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము మరియు నమ్ముతు న్నాము రాజ్యసభ సభ్యుని పాత్ర లేదా ఒక విశిష్ట నామినేటెడ్ పదవితో సహా తద్వారా మీ అనుభవం మరియు దార్శనికత దేశానికి ఉన్నత స్థాయిలో సేవ చేయగలవు. మీకు నిరంతర బలం మరియు ఎల్లప్పుడూ ముందుండి నడిపించే అవకాశం లభించాలని కోరుకుంటున్నాము.మద్దిశెట్టి సామేలు ఎన్ఎస్పి ఎన్డిపి ఎన్వైసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు %ఏ%ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్ఛార్జ్



# జిన్నారం గ్రామ ఆరో వార్డు లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కి మెమొరండం

**మెమోరండం సమర్పించిన బిక్షపతి గౌడ్- కమ్మరి విష్ణుమూర్తి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల డిసెంబర్ 20 తెలంగాణ రాష్ట్ర సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ 6 వార్డు లో నెలకొన్న సమస్య ల పరిష్కారానికి జిన్నారం మున్సిపల్ కమిషనర్ తిరుపతికి మెమోరండం అందజేయడం జరిగింది. అనంతరం దన్నారం బిక్షపతి గౌడ్ కమ్మరి వెంకటేశం ఇంటి నుండి పోసాను కుంట్ల వరకు అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ వెయ్యాలని, గ్రంథాలయం నుండి పోసాని కుంట వరకు వీధి దూపాలు వేయాలని వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు విన్నవించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ తిరుపతి సానుకూలంగా స్పందించి బడ్జెట్ వచ్చిన వెంటనే సమస్య పరిష్కరిస్తాననిహామీ ఇచ్చారు వారికి ఆరో వార్డు కాలనీ వాసులు కమిషనర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మోడీ బాబు రేవంత్ రెడ్డిల వ్యూహం

- హైదరాబాదు పై కుట్ర కేంద్ర పాలిత ప్రాంతంగా దేశ రెండో రాజధానిగా చేసేందుకు ప్రణాళిక
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్) డిసెంబర్ 20** ఏదోలాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో శనివారం కుక్క సత్యం అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుల నాయకుడు బత్తుల సోమయ్య మాటా ్లడుతూ.. ఎన్నో దశాబ్దాల పాటు కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరాన్ని మనకు కాకుండా చేసే కుట్ర సంకేతాలు , కేంద్ర పాలిత ప్రాంతంగా , దేశ రెండో రాజధానిగా చేసేందుకు ఒక ప్రణాళిక , ఇందులో మోడీ, బాబు, రేవంత్ రెడ్డి ల వ్యూహం ఉన్నట్లు వినిపిస్తున్న వార్తలు ఆందోళనకరంగా ఉన్నాయని , ఎన్నో త్యాగాలు, బలిదానాలకు పాల్పడ్డ తెలంగాణ ప్రజలు అప్రపంతంగా ఉండాలని , వీటిని తిప్పి కొట్టేందుకు సన్నద్ధంగా ఉండాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య పేర్కొన్నారూ. ఇటీవల కాలంలో హైదరాబాద్ నగరంలో చోటు చేసుకుంటున్న అనేక సంఘటనలు వాటిపై వస్తున్న అనేక వార్తల విషయంపై ఆయన స్పందించారు. ప్రత్యేకంగా ఈ అంశంపై బత్తుల సోమయ్య తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా ప్రకటించారు. జి హెచ్ ఎం సి పరిధిని పరిధిని మరింత విస్తరింప చేసే ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఔటర్ రింగ్ రోడ్ లోపల బయట ఉన్న 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనానికి తెర లేపారని విమర్శించారు. ప్రస్తుతం 650 చదరపు కిలోమీటర్ల ఉన్న జిహెచ్ఎంసి ను ఈ 27 మున్సిపాలిటీలను కలుపుకొని 2000కు పైగా చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న 150 కార్పొరేటర్లకు 300 మంది కార్పొరేటర్ లను ఏర్పాటు చేయనున్నారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మలి దశ ఉద్యమం సాగుతున్న క్రమంలో శ్రీకృష్ణ కమిటీ అభిప్రాయ సేకరణ జరుపుతున్న సమయంలో.... హైదరాబాదు ప్రాంతాన్ని కేంద్ర పాలిత ప్రాంతం లేదా దేశ రెండో రాజధానిగా మార్చే కుట్రలు ఆనాడే మొదలయ్యాయని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాంతానికి గుండెకాయ వంటి హైదరాబాద్ మహానగరంపై ఆంధ్ర వలసవాదుల కుట్రలు ఇంకా సాగుతున్నాయి ... అనడానికి ఈ వార్తలు ఒక నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావనపై తల్లిని చంపి బిడ్డను తీసిన చందంగా ఒకనాడు అభివర్ణించిన ప్రధాని మోడీ , దక్షిణాదిపై తన ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు ఈ కుట్రలో పాలు పంచుకున్నట్లు వార్తల ఆధారంగా గమనించవచ్చు అన్నారు. ఇప్పటికే అనేక హామీలను అమలు చేయకుండా కెసిఆర్ వలే నియంతృత్వంతో పరిపాలన చేస్తున్న రేవంత్ రెడ్డి ... అనేక గుళ్ళకు , గోపురాలకు వందల కోట్ల విరాళాలను ప్రకటిస్తున్న తీరు తన తన ఏబీవీపీ మూలాలను , మోడీ , బాబుల లోపాయి కారి ఒప్పందాలు..... అనేక వార్తల విశ్లేషణలు గమనిస్తే స్పష్టమవుతుందన్నారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలు, ఉదాహరణకు జిహెచ్ఎంసి విస్తరణ, బాలు విగ్రహం ఆవిష్కరణ, అంత ముందు మార్వాడీల గో బ్యాక్, ప్రస్తుతం కవిత తన కుటుంబం పై చేస్తున్న ఆరోపణలు ....వంటి చిన్న చిన్న విషయాలలో తెలంగాణ ఉద్యమకారులకు, ప్రజలకు కూడా తమ రహస్య ఏ జెండా పై దృష్టి సారించకుండా తమ తెలివితేటలను చూపిస్తున్నారని అన్నారు. ఈ కుట్రలను, కుతంత్రాలను తెలంగాణ సమాజం బట్టబయలు చేయడంతో పాటు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఒక పక్కా ప్రణాళికలో భాగంగానే ముందుగా హైదరాబాదు భౌగోళిక స్వరూపంతో పాటు వాతావరణాన్ని కూడా మార్చే ప్రక్రియను వేగ వంతంగా ప్రారంభించారని ఆరోపించారు. సుమారు 300 కోట్లతో హైదరాబాదులో భారీ టన్నెల్ అక్వేరియం ను ప్రైవేట్ భాగస్వామ్యం లో మొత్తం 1,75,000 చదరపు అడుగుల విస్తీర్ణం తో నిర్మించే దీనిని వచ్చే ఏడాది అందుబాటులో తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నారన్నారు అదేవిధంగా రెండు లక్షల కోట్లతో హైదరాబాదు మహానగరం సుందరీకరణ పనులు ఇందులో భాగంగానే చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డి పీ ఆర్ సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్న మైయినట్లు వార్తల సారాంశం... కాగా, ఫ్యూచర్ సిటీ నిర్మాణం అనుమానించాల్సిన అంశంగా పరిగణించాలని సూచిం చారు. ఇంతకు ఎందుకు ఇది? పారిశ్రామిక పెట్టుబడులను ఆహ్వానించేందుకు అనేది ఒక్క సమాధానం. ఇటీవల తెలంగాణ రైజింగ్ పేరుతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అనేది ఫ్యూచర్ సిటీ సినిమాకు ట్రైలర్ వంటిదని అర్థమవుతుందన్నారు. హైడ్రా పేరుతో బడా బాబుల తో పాటు పేదవాళ్ల ఇళ్ళను కూడా కూల్చి, స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం .... ఫ్యూచర్ సిటీ పేరుతో శ్రీశైలంబి నాగార్జునసాగర్ హైవే ల మధ్య 30,000 వేల ఎకరాలలో నిర్మించడం అంటే.... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెట్టుబడిదారులకు మాత్రమే వత్తాసు పలుకుతుందని చెప్పక తప్పడం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గతంలో హామీలు ఇచ్చిన ప్రజా సంక్షేమ పథకాల అమలును విస్మరించడం విచారకర మన్నారు. జిహెచ్ఎంసి పరిధి పెంచటం , పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందచేయక పోవటం, ఒక రకపూ వాతావరణం సృష్టించడమ్, దీనిపై ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసద్ స్పందించక పోవడం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావునిస్తోందని విమర్శించారు. కేంద్ర పాలిత ప్రాంతానికి అసదు , హైదరాబాద్ లేని తెలంగాణ కు రేవంత్ రెడ్డి లకు ముఖ్యమంత్రులుగా చే సే ఏదైనా రహస్య ఆలోచన ఏమైనా? డీలిమిటేషన్ పై మీటింగ్ దారుస్సలాం లో జరగటం పై కొందరు కార్పొరేటర్ నుంచి వస్తున్న విమర్శలు ....మోడీ, బాబు,రేవంత్ రెడ్డిల మధ్య, వీరికి వెన్నుదన్నుగా నిలిచే వెంకయ్య నాయుడు, అసద్ లు లేదా ఆ దేవుడే మన సందేహాలు తీర్చగలరని తెలిపారు. వీటిపై సీఎం రేవంత్ రెడ్డి , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంఐఎం అధినేత అసద్, బిజెపి నాయకులు జవాబులు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అనుమానాలు నిజమేనని భావించాల్సి ఉంటుందని తెలిపారు. ఇక్కడ ముఖ్యమైన విషయం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలతోపాటు హైదరాబాద్ నగరాన్ని రక్షించుకోవడంతో పాటు పరిరక్షించుకోవాల్సిన అవశ్యత ఎంతైనా ఉందని చెప్పారు. ముందుగా దీనిపై చర్చలు, సమావేశాలు అనంతరం నిర్ణయాలు , తీర్మానాలు ఆ తర్వాత ఉద్యమాలు , పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు పాలకుర్తి కృష్ణ, తునికిపాటి చారి, జంపాని అంజయ్య అంగడి బిక్షం, అంబాల రామారావు, బాలికొండ పాపయ్య, వల్లోజు వెంకన్న, కాలింగ్ గురవయ్య, వడిత్యా రాజేష్ నాయక్, వడ్డేబోయిన వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, నేలపట్ల వీరబాబు, రామ్మూర్తి నాయక్, బిక్షమా చారి, మంగి లాల్, కృష్ణమాచారి, సీతమ్మ, బోనగిరి నరసింహారావు, జయమ్మ, మేరే నాగయ్య, రామనాథం తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం చెందిన కొంపల్లి సత్తయ్య దశదిన కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాల్గొని నివాళులర్పించి,10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు..

## అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ



**చౌటుప్పల్.డిసెంబర్ 20. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో శనివారం అన్న ప్రసాద వితరణను అలిసేరి రాందాస్-ఇందిర, అలిసేరి క్రాంతి కుమార్-ప్రసన్నరాణి, అలిసేరి కిరణ్ కుమార్-మౌలిక దంపతులు వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప మాల ధార భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కర్తలు మాట్లాడు తూ.. ప్రతి ఒక్కరూ భగవంతుడు చూపే మార్గంలో మనం నడిస్తే జన్మ సార్థకమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి, వ్యవస్థాపక బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, దేవరపేల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాముగౌడ్, తాడూరు పరమేష్,సుక్క సుదర్శన్,గుత్తికొండ సుధీర్, పల్సం కిరణ్ కుమార్, పెద్దగోని రమేష్ గౌడ్,కుంటల శశికాంత్, బాలగోని మల్లేశం గౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి, బాలగొని రాము గౌడ్, బాలగోని లక్ష్మణ్ గౌడ్, విజయ్, పాశం కృష్ణ,పల్సం రాజేష్ గౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి,పెంబర్ల గణేష్,జిట్ట శివకృష్ణ,మాదాని సంపత్ కుమార్, తెజేశ్వర్,మంద విజయ్ రెడ్డి, ఉప్పు దుర్గ, సాయి కళ్లెం కృష్ణ,జోగేరందర్,నారెందర్ నాయక్,కళ్లెం తీరమలేష్ పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ చనిపోయిన హెూం గార్డ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత

**ప్రజా భద్రత కోసం పనిచేసి మరణించిన సిబ్బంది కుటుంబాన్ని ఆదుకోవడం బాధ్యత : అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్**



**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 22 న్యూస్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హెూంగార్డ్ కె.చంద్రయ్య-166 కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ సంక్షేమ నిధి నుండి అదనపు డైరెక్టర్ జనరల్ హెూంగార్డ్స్ స్వాతి లక్రా గారు మంజూరైన 15 వేల రూపాయల చెక్ ను అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ వారి కార్యాలయంలో హెూంగార్డ్స్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, హెూంగార్డ్స్ ఆర్ ఐ పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.



## కమతం రాఘవయ్య ఆశయాలను సాధిద్దాం: చంద్రశేఖర్

**కోదాడ డిసెంబర్ 20 క్రైమ్ మిర్రర్ :** కోదాడ: కోదాడ ప్రాంత భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు తమ్మర బండ పాలెం గ్రామానికి చెందిన కమతం రాఘవయ్య ఆశయాలను సాధిద్దామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు యువతకు పిలుపునిచ్చారు శనివారం మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మరబండ పాలెం లోని రాఘవయ్య స్తూపం వద్ద 35వ వర్ధంతి కార్యక్రమాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గన్నా చంద్రశేఖర్ , బెజవాడ వెంకటేశ్వర్లు,కోదాడ మండల సిపిఐ కార్యదర్శి బత్తినేని హనుమంతరావు జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అల్వాల పురం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ పోతురాజు సత్యనారాయణ పాల్గొని జెండా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాఘవయ్య బలోపేతానికి కృషి మరువలేనిదని తెలిపారు ఆయన త్యాగం కృషి మరువలేనిదని తెలిపారు రాఘవయ్య చనిపోయి 35 సంవత్సరాల అయినప్పటికీ ప్రజలు ఆయనను మరువలేని గొప్ప నాయకుడని గుర్తు చేశారు నిరుపేదల పక్షాన ఎన్నో పోరాటాలు నిర్వహించి అనేక సమస్యల పరిష్కారానికి ముందుండి బాటలు వేసిన మహనీయుడని తెలిపారు నేటి యువత ఆయన ఆశయాలను సాధించిన నాడే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళులు తెలిపారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోతురాజు రాజేశ్వరరావు కొండ కోటేశ్వరరావు,నిడిగొండ రామకృష్ణ నిడిగొండ రాంబాబు చర్ల నవీన్,,కమతం పుల్లయ్య, రాయపూడి కాటమరాజు, కంబాల స్వామి, పోతురాజు గిరి, పసుపులేటి గోవిందరావు, నిడికొండ శ్రీను పి సుధాకర్ సిపిఐ నాయకులు పాల్గొన్నారు

## రామగుండం పోలీస్ కమీషనరేట్ చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ కి నివాళి అర్పించిన అదనపు డీసీపీ అడ్మిన్

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 22 న్యూస్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్ గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యల వలన ఇబ్బంది పడుతూ ఈ రోజు తుదిశ్వాస విడిచిన సమాచారం తెలుసుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ గోదావరిఖని ఐబి కాలనీ, నివాసానికి వెళ్లి వారి పార్థివ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆత్మకి శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి ప్రార్థించారు డీసీపీ అడ్మిన్ మాట్లాడుతూ... రాజేంద్ర ప్రసాద్ 1992 బ్యాచ్ లో పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికై 33 ఎన్నేళ్లుగా పోలీసు శాఖలో నిబద్ధతతో, నిజాయితీతో ప్రజా సేవలో అహర్నిశలు శ్రమించారు. విధిని ధర్మంగా భావించి ప్రజల భద్రత కోసం పనిచేశారు. వారి ఆకస్మిక మరణం పోలీసు శాఖకు, కుటుంబ సభ్యులకు, సహచర సిబ్బందికి, పెద్దలోటు. వారి సేవలను చిరస్థాయిగా స్మరించుకుంటామనీ వారి కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక సానుభూతిని తెలియజే స్తున్నాము. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి ధైర్యం, ఓర్పు కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాము. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాం అని డీసీపీ అడ్మిన్ తెలిపారు. పోలీస్ శాఖ తరుపున అంత్యక్రియల కోసం అందించె 30, 000రూపాయల చెక్ ను వారికీ కుటుంబ సభ్యులకు అడ్మిన్ అందచేశారు. డీసీపీ అడ్మిన్ గారి వెంట పీసీ ఆర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచ లింగం, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

శేరిలింగంపల్లి డివిజన్ లోగల సుదర్శన్ నగర్ కాలనీలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ కుమార్, స్థానికవాసులతో కలిసి పలు సమస్యలపై, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.నేరుగా ప్రజలతో మాట్లాడి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రధాన సమస్యలుగా ఉన్న వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని వారికి హామీ ఇచ్చారు. గతంలో పలు కాలనీల్లో కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న చాలా కాలనీలకు కార్పొరేటర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ లో మౌలిక సదుపాయాలు ఇతర మెరుగైన సౌకర్యాలు కల్పించామని తెలిపారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.



## మానసిక పరిపక్వత తక్కువగా ఉన్న పిల్లలకు, వారి తల్లిదండ్రుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

**దివ్యాంగుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం కల్పించేలా జీవో ని తీసుకొచ్చాం**

**ఆ జీవోని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం**

**మానసిక వికలాంగుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్ష చేపడతాం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**కూకట్ పల్లి, డిసెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు, వారి తల్లిదండ్రుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే నిరాహార దీక్షకు దిగుతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బోయినపల్లి మనో వికాస్ నగర్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిసెబిలిటీస్ (ఎన్ఐఈపీఐడీ)లో శిక్షణ పొందుతున్న ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కవిత సమావేశం అయ్యారు. ఇటీవల 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఎన్ఐఈపీఐడీని సందర్శించిన కవిత శనివారం జాగృతి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో చిన్నారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మానసిక పరిపక్వత తక్కువగా ఉన్న పిల్లలకు ఏ ప్రభుత్వం వచ్చినా సరైన మేలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మానసిక ఎదుగుదల తక్కువగా ఉన్న వారిని గతంలో దివ్యాంగులుగా పరిగణించలేదని, అయితే పార్లమెంట్లో పోరాటం చేసి 21 రకాల సమస్యలు ఉన్న వారిని దివ్యాంగులుగా గుర్తింపునిచ్చేలా చేశామని తెలిపారు. తెలంగాణలో దివ్యాంగుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం కల్పించేలా తానే పోరాటం చేసి జీవో తీసుకొచ్చినప్పటికీ, అది సరిగ్గా అమలు కావడం లేదని కవిత విమర్శించారు. మానసిక ఎదుగుదల తక్కువగా ఉన్న పిల్లల తల్లిదండ్రుల బాధలు తనకు తెలుసని, వారికి ఇళ్లు కూడా అద్దెకు దొరకని పరిస్థితి ఉందన్నారు. అందుకే వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యతో బాధపడుతున్న వారు దాదాపు లక్ష మంది వరకు ఉంటారని, వారందరికీ పెన్షన్ ఇవ్వగలిగే స్థితిలో ప్రభుత్వం ఉందని కవిత అన్నారు. ప్రతి ప్రభుత్వ పథకంలో మెంటల్లీ, ఫిజికల్లీ ఛాలెంజ్ ఉన్న పిల్లల తల్లిదండ్రులకు ప్రాధాన్యం ఇవ్వాలని, అలాగే భర్త చనిపోయిన మహిళలు, ఒంటరి మహిళలకు కూడా పెన్షన్ల విషయంలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.

## నూతనంగా ఎన్నికైన కందుకూరు,మహేశ్వరం మండలాల సర్పంచ్ లను ఘనంగా సత్కరించిన రాష్ట్ర బిజెపి అధినాయకత్వం

**తెలంగాణలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే - బిజెపి చీఫ్ ఎన్. రామచందర్ రావు**



**మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మరియు మహేశ్వరం మండలాలలో ఘన విజయం సాధించినటువంటి భారతీయ జనతా పార్టీ సర్పంచ్ లను మరియు వారి యొక్క పాలకవర్గాన్ని శుక్రవారం రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మరియు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు,ఆధ్వర్యంలో నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారని దానికి నిదర్శనమే ఇటీవల జరిగినటువంటి సర్పంచ్ ఎలక్షన్ లలో భారతీయ జనతా పార్టీకి విశేష ఆదరణ లభించిందని అన్నారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటిసి ఎన్నికల్లో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని ఆదరించాలని... నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారని తెలంగాణ రాష్ట్రంలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచ్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అంజి రెడ్డి, యాదిష్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాంతియుత పోరాటం ముగిసింది.. ఇక రోడ్డెక్కి తేల్చుకుంటాం.

- కోదాడ రూరల్ సీఐ బీసీ కనుకనే సస్పెండ్ చేశారు. మిగతా వారిపై చర్యలు ఎందుకు తీసుకోరు.
- రెడ్డి కులస్తులు అంత కలిసి ఒక దళిత బిడ్డను పొట్టన పెట్టుకున్నారు.
- దళితుల ప్రాణాలు అంటే విలువ లేదా ఎమ్మెల్యే
- కేసును నీరుగార్చేందుకు డీఎస్పీల కుట్ర - ఉన్నతాధికారులపైనా చర్యలకు డిమాండ్.
- మాజీ ఎమ్మెల్యే మౌనం వెనుక మర్మమేమిటి.
- శాఖాపరమైన చర్యల్లో వివక్ష వద్దు.. ఎస్ఐ సురేష్ రెడ్డిపై వేటు వేయాల్సిందే
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ.



**కోదాడ డిసెంబర్ 20 క్రైమ్ మిర్రర్ :** కోదాడ :దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి తో పాటు సంబంధిత అధికారులు అందరిపై చట్టపరంగా, శాఖపరమైన చర్యలు తీసుకోవడమే తమ ప్రధానమైన డిమాండ్ అని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలుకూరు ఎస్సై రెడ్డి కమ్యూనిటీ కావడం వాళ్ళనే కేవలం ఎస్ పి ఆఫీస్ కు అటాచ్ చేసి బీసీ అయినటువంటి రూరల్ సీఐపై సస్పెండ్ వేటు వేశారని అన్నారు. రాజేష్ కేసులో తమ కులాలకు,మతాలకు అతీతంగా డీజీపీకి, ఎస్సీ కమిషన్ కు కేసులో తమ వాళ్ళు ఉన్న చర్యలు తీసుకోమని ఫిర్యాదు చేసామని తెలిపారు. ఎస్కార్ట్ వచ్చిన వారిపై కేసును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించిన డీఎస్పీ,ఎస్పీపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో ఎవరూ లేనట్టుగా రెడ్డి కమ్యూనిటీకి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి పోస్టుమార్టం ఎందుకు చేశారు. అదే రోజు రాత్రి చిలుకూరు ఎస్సై పై పోస్టుమార్టం చేసిన డాక్టర్ ను ఎందుకు కలిశారు. పోస్టుమార్టం వీడియోను చిత్రీకరించేందుకు హైదరాబాద్ నగరంలో ఎవరూ లేనట్టుగా కోదాడ పట్టణంలోని మయూరి స్టూడియో రామకృష్ణారెడ్డి ని పిలిపించి ఎందుకు వీడియో తీయించారు.రెడ్డి కులస్తులు అంతా కలిసి ఒక దళిత యువకుడి ని పొట్టన పెట్టుకున్నారు.ఈ హత్య కేసులో స్థానిక ఎమ్మెల్యే ప్రత్యక్ష భాగస్వామిగా ఉన్నారని దళితుల ప్రాణాలు అంటే మీకు అంత చౌకగా కనిపిస్తున్నాయా ఎమ్మెల్యే గారు?" అని ఆయన నిలదీశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ ఉదంతంపై ఏమీ పట్టనట్లు వ్యవహరించడం బాధాకరమని అన్నారు. దళిత బిడ్డకు అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉన్న ఈ నాయకులు రేపు ఏ మొహం పెట్టుకొని మాదిగ వాడల్లో, పల్లెల్లో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. మాదిగ జాతి భవిష్యత్తు మరియు అస్తిత్వమే తమకు ముఖ్యమని, దీనిపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

లాక్ అప్ డెత్ కేసులో బాధ్యులైన వారందరిపై హత్య నేరం మోపి 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సర్వీస్ నుంచి పూర్తిగా తొలగించాలన్నారు లేనిపక్షంలో తాము ఇప్పటి వరకు శాంతియుతంగా నిరసన తెలిపామని ఇకపై రోడ్డు ఎక్కి తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.

## పార్టీ వ్యతిరేకులపై బిఆర్ఎస్ కఠిన చర్యలు సరైనవే..

**పార్టీకి మోసం చేసే వారిని ఉపేక్షించేది లేదు- కేటీఆర్ చర్యలను స్వాగతించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి..**

**సొంతింటిలో కుంపటి పెట్టే వారిపై ఇదే తరహా చర్యలు- కూసుకుంట్ల. సొంతపార్టీ నేతల నిర్లక్ష్యంతో, ఓటమి పాలైన అభ్యర్థికి ధైర్యం చెప్పిన నేతలు..**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల అనంతరం, భారత రాష్ట్ర సమితి పార్టీ తన క్రమశిక్షణ వైఖరిని, కఠినంగా అమలు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మేటిచందాపూర్ గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో, పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన చెరుకు లింగం గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఐతగోని అశోక్ గౌడ్లను, పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బిఆర్ఎస్ స్పష్టమైన సంకేతాన్ని ఇప్పటికే పంపింది. ఈ నెల 11న జరిగిన ఎన్నికల్లో, బిఆర్ఎస్ పార్టీ తరుపున ఏరుకొండ అబ్బయ్యను, మునుగోడు నియోజకవర్గ పార్టీ ఇంచార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. అయితే పార్టీ అభ్యర్థిని కాదని, ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా వ్యవహరించడం ద్వారా, అంతర్గతంగా పార్టీ బలహీనపడిందన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ఈ చర్యలే చివరకు అభ్యర్థి ఓటమికి దారితీశాయన్న భావన, పార్టీ శ్రేణుల్లో బలంగా వ్యక్తమైంది. ఈ పరిణామాలు గ్రామస్థాయిలో తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి. పార్టీపరువుతో పాటు క్రమశిక్షణ దెబ్బతిన్నాయని, భావించిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఈ నెల 16న జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో పార్టీ నిర్ణయాలను బేఖాతరు చేసిన వారిపై, కఠిన చర్యలు తీసుకోవాలంటూ విస్తృత చర్చ జరిగింది. పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా వ్యవహరించడం, కేవలం వ్యక్తిగత తప్పిదం కాదని, పార్టీ ఉనికికే ముప్పుగా మారుతుందన్న అభిప్రాయానికి సమావేశం చేరుకుంది. దీనితో ఇరువురిని పార్టీ నుంచి బహిష్కరించాలంటూ, అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామస్థాయి తీర్మానాన్ని మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన అనంతరం, ఆయన ఈ వ్యవహారాన్ని పార్టీ క్రమశిక్షణ కోణంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నియమాలు అందరికీ సమానమేనని, పార్టీ



అభ్యర్థికి వ్యతిరేకంగా వ్యవహరించడం అత్యంత తీవ్రమైన పార్టీ వ్యతిరేక చర్యగా భావిస్తామని స్పష్టం చేశారు. ఎంతటి పదవులు, హోదాలు ఉన్నా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే, చర్యలు తప్పవని ఆయన తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంతో చెరుకు లింగం గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఐతగోని అశోక్ గౌడ్లను, బిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నిర్ణయం గ్రామ రాజకీయాల్లో మాత్రమే కాకుండా, మర్రిగూడ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పార్టీ అంతర్గత విభేదాలకు తావులేకుండా, భవిష్యత్తు ఎన్నికలలో క్రమశిక్షణే, కీలక ఆయుధమన్న సంకేతాన్ని బిఆర్ఎస్ పార్టీ ఈ చర్య ద్వారా స్పష్టంగా పంపిందన్న విశ్లేషణ వినిపిస్తోంది. మొత్తంగా మేటిచందాపూర్ ఘటన, గ్రామస్థాయి ఎన్నికలలైనా పార్టీ క్రమశిక్షణ విషయంలో, రాజీలేదన్న బిఆర్ఎస్ వైఖరికి ప్రతీకగా మారింది. ఇది రానున్న రోజుల్లో పార్టీ శ్రేణులకు హెచ్చరికగా, ప్రత్యర్థులకు రాజకీయ సందేశంగా నిలవనుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇదిలా ఉండగా తాము చేసింది తప్పేమి కాదన్నట్లు వ్యవహరిస్తున్న తీరుపై, ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. వ్యక్తిగత కారణాలతో ఒక్కరిద్దరి తప్పిదంతో పార్టీని, వ్యక్తిని నష్టం చెయ్యడం సరికాదన్నారు.. ఈ ఇద్దరి కారణంగా ఓటమి పాలైన ఎరుకొండ అబ్బయ్యకు పార్టీ శ్రేణులు ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలు స్పందించారు. పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వ్యక్తులను, సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వారు స్వాగతించారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారి పట్ల, బిఆర్ఎస్ కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎరుకొండ అబ్బయ్య, మాజీ ఎంపీటీసీ సరితనాగేష్ తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## రావిర్యాలలో కన్నుల పండుగగా ఇరుముడి పూజా,పదునెట్టంబడి మహా పూజ





**అయ్యప్ప నామస్మరణాలతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం**

**రావిర్యాల నుండి శబరిమలకు బయలుదేరిన 160 మంది అయ్యప్ప స్వాములు**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాల లోని శ్రీ జన్నాయి గూడెం చత్రగిరి లక్ష్మీనరసింహస్వామి ఆవరణలో శ్రీ అయ్యప్ప స్వామి సన్నిదానంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా ఇరుముడి పూజ,పదునెట్టంబడి మహా పూజ కార్యక్రమం బ్రహ్మశ్రీ రంజిత్ గురుస్వామి కరకమలమచేత నిర్వహించారు. ఉప్పునూతల సుధాకర్ గురుస్వామి 18 సంవత్సరాలు మాలధారణ పూర్తి చేసుకున్న సందర్భంగా పదునెట్టాంబడి పూజ కొబ్బరి చెట్టు పూజ నిర్వహించారు . రావిర్యాలలో ప్రతి ఏటా కార్తీకమాసంలో మాలలు వేసి 41 రోజు స్వామి వారి కఠినమైన దీక్షను పూర్తి చేసుకుని గ్రామంలోని స్వాములందరూ కలిసి ఒకేసారి శబరిమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తున్నది. అలాగే ఈ సంవత్సరం కూడ గ్రామంలో 160 మంది స్వాముల మాలధారణ చేసి దీక్ష అనంతరం సన్నిధానంలో గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి మహా పూజ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు, మహా ఇరుముడి పూజ కార్యక్రమంలో సుమారు 4వేల మంది భక్తులు అయ్యప్ప స్వామి పూజని తిలకించరు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. రావిర్యాలలో వాతావరణం నెలకొన్నది. శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం నుండి స్వాములు తలపై ఇరుముడి పెట్టుకొని మంగళ వాయిద్యాలతో నడుచుకుంటూ శరణు గోషాలు చెప్పు కుంటూ. శ్రీ ఓంకారేశ్వర ఆలయంలో కొబ్బరి కాయను కొట్టి శబరిమలకు బయలుదేరారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.